నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 24, మే 2024 16 పేజీలు



# కౌంటింగ్ ఏర్పాట్లను పక్కాగా ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



2లో...

# రారండోయ్.. చేరండోయ్...!

- ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తున్న వైనం
- కొత్త అడ్మిషన్లకై వేట
- టార్గెట్లు నిర్ణయిస్తున్న యాజమాన్యాలు
- లక్ష్యం పూర్తి చేస్తేనే కొనసాగింపు



ప్రభాతవార్త, సూర్యాపేట: ఒకవైపు ఎమ్మెల్సీఉప ఎన్నిక ప్రచారం జరుగుతుది. అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఒకరు కాగానే మరొకరు ప్రచారానికి వచ్చి ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఫోన్ మెసేజ్‌లతోపాటు నేరుగా ఫోన్లు చేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రులను అభ్యర్థిస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్లు మరోవైపు ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలలో చేర్పించాలని ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులను కోరుతున్నారు. ఒకరి తర్వాత మరొకరు వస్తుండడంతో ఎవరు ఏ ప్రచారానికి వస్తున్నారో అయోమయ పరిస్థితి నెలకొంది. పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫలితాలు ప్రకటించిన తర్వాత అధ్యాపకులు ప్రచారాన్ని మొదలుపెట్టారు. గత 20 రోజులుగా గ్రామాల్లో అధ్యాపకులు చేసే ప్రచార ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తుది. ముందుగానే ఉత్తీర్ణులైన విద్యార్థుల జాబితాలను ఆయా పాఠశాలల, కళాశాలల ప్రధానోపాధ్యాయులు నుండి తీసుకొని అడ్రస్‌లు, ఫోన్ నెంబర్లు సేకరించి వారి ఇళ్లకు వెళ్తున్నారు.

2లో...



# బీఆర్ఎస్ దారిలోనే రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

## కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి

- సిఎంకు రైతుల కంటే ఎన్నికలే ముఖ్యంగా మారాయి
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల కక్ష పూరితంగా వ్యవహారిస్తుంది
- వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

2లో...

బీబీనగర్, మే 23 ప్రభాతవార్త : రాష్ట్రంలో రైతులు అనేక రకాలుగా నరకం అనుభవిస్తున్నారని, పదేళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, అదే దారిలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలంలోని రాఘవాపురం, రుద్రవెల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన సందర్శించి రైతులతో ముచ్చటించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి 45 రోజులు గడిచినా పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేసిన పరిస్థితి లేదన్నారు. కనీసం ఇక్కడి ప్రజా ప్రతినిధులు రైతులను పలకరించిన వారి సమస్యలు తీర్చిన పరిస్థితి లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి రైతుల సమస్యల కంటే ఎన్నికలే ముఖ్యమైనవన్నారు. సిఎంకు రైతుల పట్ల ఏమ్మాత్రం కనికరం లేదన్నారు.



# పంచాయతీల్లో ఎన్నికల సందడి

- మరో నెలలో పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు
- ఈ పంచాయతీ ఎన్నికల పోటీల్లో ఆశావహులు?
- గతంలో ఉన్న రిజర్వేషన్లు ఉంటాయా లేదా?
- యువతను మచ్చిక చేసుకునే ప్రయత్నంలో నాయకులు?
- గ్రామాలలో జోరందుకున్న నాయకుల హడావుడి..

తిరుమలగిరి, ప్రభాతవార్త: మొన్నటి వరకు గ్రామాల్లో నాయకులు లోక్‌సభ ఎన్నికల హడావిడిలో ఉన్నారు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభం కానుంది. గత సంవత్సరం జనవరితో సర్పంచుల పదవీకాలం ముగిసిపోయింది. అప్పటి నుంచి ప్రత్యేకాధికారుల పాలనలోనే గ్రామపంచాయతీల పాలన కొనసాగుతున్నాయి. మరో నెలలో అనగా జూన్‌లో ఎన్నికలు..ఏర్పాట్లలో అధికార యంత్రాంగం తరుణంలో గ్రామాలలో పలు పార్టీల నాయకుల్లో టెన్షన్ మొదలైంది. జూన్, జూలైలోనే పంచాయతీ ఉంటాయని ఎన్నికలు వార్తలు వస్తుండడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా పంచాయతీ నిర్వహణకు కసరత్తు ప్రారంభించిందన్న గ్రామాల్లో హడావుడిగా ఉన్నాయి.

2వ పేజీలో...



# పేరు గొప్ప.. ఊరు దిబ్బ

- లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం
- గాడితప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం
- స్మశాన వాటికలో కరువైన నీటి సరఫరా
- ప్రహరీ గోడ లేక రక్షణ కరువు
- ఛోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

భువనగిరి, ప్రభాతవార్త : చివరి మజిలి కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అందుకు అనువైన వేదికను రూపొందించాలనే అప్పటి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్మశాన వాటికల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఎంతో మహోన్నతమైన లక్ష్యంతో ప్రభుత్వం దహన సంస్కారాల నిమిత్తం గ్రామాలకు అందుబాటులో వైకుంతదామాలను నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడంతో పాటు అందుకు అవసరమైన నిధులను విడుదల చేసింది. స్మశాన వాటికల్లో దహన సంస్కారాల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు స్నానాల గదులు, దుస్తులు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయడంతో పాటు స్మశాన వాటిక నిర్మాణం చుట్టూ ప్రహరీ గోడలు నిర్మించాల్సి ఉంది. యేండ్లు గడిచిపోతున్నా ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించినా లక్ష్యం నెరవేరకపోవడమే కాకుండా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని అనేక వైకుంత దామాలలో నీటి వసతి కల్పించకపోతుండడంతో అంత్యక్రియలు చేసే సందర్భంలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

9లో...

# రారండోయ్.. చేరండోయ్..!

మొదటి పేజీ తరువాయి

తల్లిదండ్రులను కలసి మంచి విద్యాబోధనను అందిస్తున్నామని, అవసరమైతే రాయితీ కూడా ఇస్తామని తల్లిదండ్రులకు చెప్తూ పిల్లలను చేర్పించాలని కోరుతున్నారు. పాఠశాలల్లో, కళాశాలలో సాధించిన ఫలితాలను తెలియజేయడంతో పాటు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ తగిన శ్రద్ధ తీసుకుంటామని తెలియజేస్తున్నారు. విద్యా బోధనతోపాటు క్రీడలు కూడా నేర్పించనున్నట్లు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని వివరిస్తున్నారు. యాజమాన్యాలు ఉపాధ్యాయులకు కొంత మేరకు టార్గెట్లు కేటాయించడంతో విద్యార్థుల ఇళ్ళ ముందు ఉదయాన్నే ప్రత్యక్షమవుతున్నారు. అడ్మిషన్లను పొందేందుకు అన్ని రకాలుగా నచ్చ చెప్తున్నారు. ప్రవేశాలకు సంబంధించిన దరఖాస్తులపై సంతకాలు కూడా చేయించుకుంటున్నారు. అవసరమైతే సంబంధిత ధ్రువపత్రాలను కూడా దరఖాస్తులకు జత చేసి తీసుకెళ్తున్నారు. ఎలాగైనా తమకిచ్చిన టార్గెట్లను పూర్తి చేసి తిరిగి ఈ విద్యా సంవత్సరం ఉద్యోగంలో కొనసాగేందుకు ఉపాధ్యాయులు పడుతున్న కష్టం వర్ణనాతీతం. యాజమాన్యాలు కేటాయించిన టార్గెట్లలో కొంత శాతం అయినా పూర్తి చేస్తే తిరిగి ఉద్యోగంలో కొనసాగి అవకాశాలు ఉన్నాయి. ఉద్యోగాలను నిలుపుకునేందుకు ప్రైవేటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు పడుతున్న శ్రమ అంతా ఇంత కాదు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. ప్రతి సంవత్సరం డిగ్రీ, పీజీ, బీఈడీలు పూర్తి చేస్తున్న వారి సంఖ్య పెరుగుతుంది. చదువుకున్న వారందరికీ కొలువులు దొరకటం కష్టం. ఈ క్రమంలో ప్రైవేటు ఉద్యోగాల్లో చేరక తప్పదు. వేతనాలు తప్పుగా ఉన్నప్పటికీ బ్రతుకుతెరువు నిమిత్తం కుటుంబాలను పోషించుకునేందుకు, చదువుకున్న చదువును సార్థకత చేసుకునేందుకు ఉపాధ్యాయులుగా పనిచేయక తప్పడం లేదు. ఈ క్రమంలో వారికున్న పరిచయాలతో యాజమాన్యాలు నిర్ణయిచిన లక్ష్యాలను కొంతమేరకైనా పూర్తి చేసేందుకు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులు ఉంటేనే వాటిని నడిపేందుకు అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాలలు, కళాశాలలో చేర్పించక తప్పడం లేదు. ప్రైవేటు విద్యాసంస్థల మధ్య పోటీ తత్వం ప్రతి ఏటా పెరుగుతుంది. నూతన సంస్కరణలకు శ్రీకారం చుడుతూ విద్యార్థులు ఆకర్షించేలా విద్యాసంస్థల్లో చర్యలు తీసుకుంటున్నారు. హాస్టల్ సౌకర్యము కల్పిస్తున్నారు. ఇష్టం ఉన్న విద్యార్థులు హాస్టల్లో ఉంటుండగా మిగిలిన విద్యార్థులు డే స్కాలర్స్‌గా చదువుకుంటున్నారు. జూన్ 1 నుండి జూనియర్ కళాశాలలు, జూన్ 12 నుండి పాఠశాలలు పున ప్రారంభించనున్నారు. ఈ లోపు విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించుకునే పనిలో ప్రవేటు యాజమాన్యాలు, ఉపాధ్యాయులు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కూడా జూన్ మొదటి వారంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి వారం రోజులపాటు గ్రామాల్లో ప్రచారం చేసి విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయనున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్లు సైతం జూన్ 1 నుండి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ప్రభుత్వ కూడా నిర్ణయించడంతో ఉపాధ్యాయులు, లెక్చరర్లు ప్రచారం చేపట్టనున్నారు. ప్రభుత్వం కూడా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను బలోపేతం చేసే దిశగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి అమలు చేస్తుంది. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నందున ప్రభుత్వ అధ్యాపకులు కూడా శ్రమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పోటీ ప్రపంచంలో ప్రైవేటు విద్యాసంస్థలను ఎదుర్కోవాలంటే ప్రభుత్వ విద్యా సంస్థలు కూడా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉండడంతో ప్రభుత్వము ఆ దిశగా అడుగులు వేస్తుంది.

## బీఆర్ఎస్ దారిలోనే రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ : కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి









మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ప్రతి గ్రామంలో ప్రతి రైతు దగ్గర ఉన్నటువంటి ధాన్యాన్ని కొనుగోలు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రెండు వేల పైచిలుకు ఎంఎస్పీ ఇచ్చిన కొంటున్నట్లు తెలిపారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చాక 61 శాతం ఎంఎస్‌పి పెంచడం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల పక్ష కక్షపూరితంగా బాధ్యతారహితంగా వ్యవహరిస్తుందన్నారు. గతంలో కేసిఆర్ పిరవేస్తే ఉరి అన్నట్లుగా ఉందన్నారు. ఎన్కిలకు ముందు ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఓట్లు దండుకున్నారని, అందులో ఒక్కటైనా రైతులకు సంబంధించిన ఉందా అని, చెయ్యి గుర్తుపై రైతులు ఓట్లు వేసినందుకేనా వారికి చెయ్యి చూపిందన్నారు. రైతులకు ధాన్యం మీద ఇస్తామన్న బోనస్ ఎందుకు ఇవ్వడం లేదన్నారు. రైతులను గోసపెట్టడమే ఇందిరమ్మ రాజ్యమా .. ఇదేనా కాంగ్రెస్ రాజ్యమం అని ప్రశ్నించారు. రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలన్నారు. బ్యాంకర్లు పాత అప్పులు ఉన్నాయని కొత్త అప్పులు తీయడం లేదన్నారు. రుణమాఫీ చేయడంపై దేవుడి మీద ఒట్లు వేస్తే రైతులకు లాభం జరగదన్నారు. రైతులకు రుణమాపీ చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. తెలంగాణలో రైతులు 90 శాతం దొఉడ్డ వడ్లను పండిస్తారని ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వం తీసుకునేందుకు సిద్దంగా ఉందన్నారు. కేంద్రం వడ్లు తీసుకునేందుకు సిద్దంగా ఉంటే కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఏమి బాద అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల అన్యాయం చేశారని, కేసిఆర్ నడిచిన దారిలోనే రేవంత్‌రెడ్డి పడుస్తున్నాడన్నారు. తడిసిన ధాన్యాన్ని భే షరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల దొడ్డు ధాన్యానికైనా సన్నాలకైనా రూ.500 బోనస్ ఇవ్వాల్సిందేనన్నారు. ఒకవేళ రైతుల పట్ల ప్రేమ ఉంటే సన్న ధాన్యానికి వెయ్యి బోనస్ ఇవ్వాలన్నారు. గా ్యరంటీల్లో ఒకటైన బోసన్ తప్పా ప్రతి ఖర్చు కేంద్రం భరిస్తుందన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ తక్షమే అమలు చేయాలన్నారు. రైతు బంధు పేరు మార్చి రైతులకు రూ.15000 ఇస్తామని రైతు కూలీలకు రూ.12000 ఇస్తామని చెప్నారు. ఎప్పటి నుంచి ఇస్తారో చెప్పాలన్నారు. ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారంటీలు గాలికి వదిలేశారన్నారు. రేవంత్‌రెడ్డి ఢిల్లీ చట్టు తిరగడం కాంగ్రెస్ పార్టీకి సూట్కేస్‌లు మోయడం సరిపోయిందన్నారు. రైతుల వ్యతిరేకతను కూడగట్టుకుని వారి పక్షంలన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోళి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, సుర్కంటి రంగారెడ్డి, పక్కీరు రాజేందర్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రబాకర్, గాదె లింగారెడ్డి, చందుపట్ల వెంకటేశ్వర్లు, కడెం పాండురంగం, ముప్కె సుధాకర్, కాసుల శ్రీకాంత్, నీలం లక్ష్మణ్, వంశీగౌడ్, స్వామిగౌడ్, సదానందంగౌడ్ తదితరులున్నారు.

# పంచాయతీ ఎన్నికల సందడి

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల వార్తలు ఇప్పటివరకు గతంలో గ్రామ పంచాయతీల రిజర్వేషన్లు ఉంటాయా లేదా అనేది నాయకులు ఆలోచనలో పడ్డట్టు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ఆయా గ్రామాల్లో సర్పంచులు కావాలనే ఆశతో ఉన్న వివిధ పార్టీల నాయకులు తమ పంచాయతీ, వార్డుల్లో ఏ రిజర్వేషన్ వస్తుందోనని ఎదురు చూస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహులు రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నిన్న మొన్నటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో హడావుడిగా ఉన్న నాయకులు ఇకనుంచి పంచాయతీ ఎన్నికలకు సిద్ధం అవుతున్నట్లు గ్రామలలో చర్చించుకుంటున్నారు. ఎన్నికల సమయం రోజు రోజుకూ దగ్గర పడుతుండడంతో ఏ క్షణంలోనైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందనే చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ తరుణంలో మండలంలోని గ్రామాల్లో ఎక్కువశాతం బీఆర్ఎస్ ప్రజా ప్రతినిదులు ఉండగా..ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కొందరు బీఆర్ఎస్ నేతలు ఇప్పటికే పలుపు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు మరికొందరు కాంగ్రెస్‌లో చేరేందకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఇప్పటి నుంచే యువతను మచ్చిక చేసుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. నాయకులలో ఇన్ని రోజుల నుండి లేని ఈ ఆప్యాయంగా మాట్లాడే మాటలు ఇప్పుడు ఎందుకు వచ్చాయో యువత కూడా ఆలోచనలో పడ్డట్టు తెలుస్తుంది. గ్రామాలలో నాయకులు ఇప్పటినుండే ప్రతి ఒక్కరిని అప్యాయతతో పలకరింపులు మొదలుపెట్టారు. వివిధ పార్టీల నాయకులు ఎవరికి వారే వారి ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారనేది గ్రామాలలో చర్చించుకుంటున్నారు. ఎప్పుడూ లేని మంచితనం నాయకులలో ఎలా. వచ్చింది అనేది గ్రామాల ప్రజలలో చర్చ మొదలైంది. ఎన్నికల నిర్వహణపై దృష్టి పెట్టడంతో నాయకులు గ్రామాలలో ఆశావాహులు ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీంతో గ్రామాలలో మళ్లీ ఎన్నికల సందడి కనిపిస్తుంది. ఇతర సామాజిక వర్గాల ప్రతినిధులు కూడా ఈ పంచాయతీ ఎన్నికల వైపు దృష్టి సాదిస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఈ పార్టీయే అత్యధిక స్థానాలు గెలుచుకుంటుందని నాయకులలో చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్‌లో ఉన్న సర్పంచులు, వార్డు సభ్యులలో ఆలోచనలో పలువురు సర్పంచులు మల్లగుల్లాలు పడుతున్నట్టు తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో రాజకీయం వేడిగా మారి జిల్లాలో మరియు మండలాలలో నుండి గ్రామస్థాయికి రాజకీయ వేడి తారాస్థాయికి చేరుతుందని గ్రామాలలో చర్చగా మొదలైంది.

## కౌంటింగ్ ఏర్పాట్లను పక్కగా ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే



భువ నగిరి ప్రభాతవార్త: జూన్ 4వ తేదీన భువనగిరి పార్లమెంట్ కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు ఎ ˇ ర ా ౖ గ ా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లకు సూచించారు. గురువారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన భువనగిరి పార్లమెంటు నియోజకవర్గానికి సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, నోడల్ అధికారులతో సమావేశమై పార్లమెంట్ కౌంటింగ్ కోసం చేపట్టే ఏర్పాట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఓటు గోప్యత చాలా ముఖ్యమని, స్ట్రాంగ్ రూమ్ నుండి కౌటింగ్ హాలుకు, కౌంటింగ్ అనంతరం తిరిగి స్ట్రాంగ్ రూముకు ఈవీఎం యంత్రాలను సీల్ వేసి భద్రపరిచే ప్రక్రియలో ప్రతి దశలో కూడా ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటించాలని సూచించారు. కౌంటింగ్ కమ్యూనికేషన్ ప్లాన్, కౌంటింగ్ ఏజెంట్ల నియామకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కౌంటింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఏర్పాట్లు, సీల్ వేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కంప్యూటర్స్, స్కానర్స్, ప్రింటర్స్, స్టేషనరీ, కౌంటింగ్ సెంటర్‌లో కావలసిన వసతులు, ఫర్నీచర్, త్రాగునీరు, టిఫిన్, భోజన తదితర ఏర్పాట్లను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, భువనగిరి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్‌డిఓ అమరేందర్, ఆలేరు అసిస్టెంట్ అధికారి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, మునుగోడు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.సుబ్రహ్మణ్యం, నకిరేకల్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పూర్ణచందర్, తుంగతుర్తి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి బి.ఎస్.లత, జనగాం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డి.కొమురయ్య, ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కె.అనంతరెడ్డి, నోడల్ అధికారులు, ఎంకోర్ ఆపరేటర్స్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధవనంలో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

నాగార్జునసాగర్, మే 23, (ప్రభాతవార్త):
ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దార్శనీయకుడని ఆయన చూపిన అష్టాంగ మార్గం ఆచరనీయమని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. రమేష్ నాయుడు అన్నారు. నాగార్జునసాగర్‌లోని బుద్ధ వనములో తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 2568వ బుద్ధ జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఆయనతోపాటు కర్ణాటక రాష్ట్రంలోని బైలు కుప్పే, సెర బౌద్ధ ఆరామానికి చెందిన గెషే నవాంగ్ జుంగె, సికింద్రాబాద్ మహాబోధి బుద్ధ విహారం నుండి వచ్చిన శీలం చారోలా నేతృత్వంలో ముందుగా బుద్ధుని పాదాల వద్ద బుద్ధ పాద వందనం సమర్పించిన తర్వాత మహా స్థూపం అంతర్భాగంలోని ఆచార్య నాగార్జున కాంస్య విగ్రహం వద్ద పుష్ప నివాళి అర్పించారు. అనంతరం మహా స్థూపంలోని సమావేశ మందిరంలో బుద్ధ వందనముతో ప్రారంభమైన బుద్ధ జయంతి ఉత్సవ సభకు అధ్యక్షత వహించిన టూరిజం ఎండి రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే



బుద్ధవనములో బుద్ధ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించమన్నారు. గౌతమబుద్ధని బోధనలు ప్రపంచం మొత్తానికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బుద్ధ వనం ఓ ఎస్‌డి సుధన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, హోటల్స్ జీఎం నాదన్ నల్లగొండ జిల్లా పర్యాటక అధికారి శివాజీ, విజయ్ విహార్ మేనేజర్ కిరణ్ మరియు బౌద్ధ అభిమానులు ఈ వేడుకలలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

బీబీనగర్, మే 23 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఆయన స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ నాయకులు పోట్ల శ్యామ్‌గౌడ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణగౌడ్, బద్దం వాసుదేవరెడ్డి, పంజాల శ్రీనివాస్‌గౌడ్, టంటం భార్గవ్, సోమ శివ, ఉత్సలాంచి శ్రీకాంత్, పల్ల భాస్కర్‌రెడ్డి, దేశం విజయ్, పంజాల సదానంద్, జశ్వంత్‌రెడ్డి, వంశీగౌడ్ తదితరులున్నారు.

## రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

బీబీనగర్, మే 23 (ప్రభాతవార్త)



వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఏనుముల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం కొండమడుగు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్‌గౌడ్, బిసి సెల్ మండల ప్రధాన కార్యదర్శి దూసరి మహేష్, ఎండి.మున్నా, కనకబోయిన శ్రీరామ్, బద్దం మాదవరెడ్డి, వెంకటేశం, కడెం శ్రీకాంత్ తదితరులున్నారు.

## విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదే మృతి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):
విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదే మృతి చెందిన సంఘటన పట్టణంలోని హుస్నేనాబాద్‌లో గురువారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం హుస్నేనాబాద్‌కి చెందిన తుమ్మేటి అంజయ్య పాడి గేదెలను తోలుకొని మేత కోసం వెళుతుండగా దారిలోని మున్సిపల్ మోటార్

## ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడిన వ్యక్తి తీవ్ర గాయాలు

తుంగతుర్తి, మే 23 (ప్రభాతవార్త):



ప్రమాదవశాత్తు తాటి చెట్టు ఎక్కుతుండగా తాటి చెట్టుపై నుండి పడిన వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామ శివారులో పాలకుర్తి యాదయ్య(52) రోజు వారీగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో మోకు జారీ తాటిచెట్టుపై నుండి పడి తీవ్ర గాయాలైన యాదయ్యను తుంగతుర్తి ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద యాదయ్య కుటుంబాన్ని పోషించే ఇంటి పెద్దకు తీవ్ర గాయాలు కావడంతో వారు కంటతడి పెడుతూ ప్రభుత్వం మాకు ఆర్థిక సహాయం అందించాలని వేడుకున్నారు. యాదయ్యకు భార్య కుమారుడు, కూతురు ఉన్నారు.

## నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

: జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అనురాధ

చౌటుప్పల్, మే 23 (ప్రభాతవార్త)



నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి కె.అనురాధ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని పలు విత్తనాలు, ఎరువుల విక్రయ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వానాకాలం ప్రారంభ దశలో రైతులు వ్యవసాయ సాగుకు మొగ్గు చూపు తారని, రైతుల అవసరాలను ఆసరా చేసుకుని మోసగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. నకిలీ విత్తనాలను విక్రయించినట్లు రుజువు అయితే వారిపై పిడి యాక్టు కింద కేసులు నమోదు చేసా_మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఒ ముత్యాల నాగరాజు తదితరులున్నారు.

## గంగా భవానీ దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

సంస్థాన్‌నారాయణపురం, మే 23 (ప్రభాతవార్త)
సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని శ్రీ గంగా భవానీ దేవాలయ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా రానమల్ల వీరస్వామి, అధ్యక్షునిగా రానమల్ల ఆంజనేయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి జాత ఉత్సవాలకు మా వంతుగా కృషి చేస్తామన్నారు. తమ ఎన్నికలకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## ట్రాక్టర్ బోల్తా పడి యువకుడు మృతి

ఆత్మకూర్(ఎస్),23మే,(ప్రభాతవార్త):



వేసవి సెలవులకు అమ్మ ఇంటికి సరదాగా వచ్చిన బిటెక్ విద్యార్థి ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన సంఘటన ఆత్మకూర్ మండల కేంద్రం సంద్యాలవారిగూడెంలో గురువారం సాయంత్రం జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యలమరెడ్డి హేమంత్‌రెడ్డి (19) భూమి దున్నేందుకు వెళుతూ ప్రమాదవశాత్తు పల్టీ కొట్టి పక్కనే ఉన్న బురదగుంటలో పడి కూరుకు పోయి ఊపిరాడక యువకుడు మృతి చెందాడు.నంద్యాల గూడెంకు చెందిన నంద్యాల మల్లారెడ్డి కూతురు శిరీషను ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం ఏదులవారి గూడెం వెంకటరెడ్డితో గత 22 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. వారికి ఇద్దరు కుమారులు.వేసవి సెలవుల్లో తమ అమ్మమ్మగారి ఇంటికి నంద్యాలవారిగూడెంకు వస్తూ ఉంటారు.పెద్ద కుమారుడు మృతుడు హేమంత్‌రెడ్డి హైద్రాబాద్‌లో బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.ఇటీవల సెలవులకు నంద్యాలవారిగూడెంకు వచ్చి తాత వాళ్ల వ్యవసాయ భూమిని ట్రాక్టర్‌తో వెళ్లి ఉదయం దున్ని వచ్చాడు. మరి కొంత భూమి దున్నాల్సి ఉండగా, సాయంత్రం ట్రాక్టర్‌తో వెళుతుండగా, ప్రమాదవశాత్తు పల్టీ కొట్టింది.ఈ ప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న బురదగుంటలో పడి ఊపిరి అందక అక్కడికక్కడే మృతి చెందాడు.పరిసర ప్రాంతాలవారు చూసి కుటుంబ సభ్యులకు ,పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## విద్యుత్‌ఘాతానికి రెండు పాడి గేదెలు మృతి

నడిగూడెం,మే23, (ప్రభాతవార్త :
మండలంలోని నారాయణపురం గ్రామంలో విద్యుత్‌ఘాతానికి గురై



రెండు పాడిగేదెలు మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. దేవరం వీరారెడ్డి అనే రైతుకు చెందిన పాడిగేదెలు గ్రామ వెలుపల పొలాల్లో మేత మేసేందుకు వెళ్ళాయి. ఈదురు గాలులకు విద్యుత్ తీగ తెగి పడింది. మేత మేస్తూ గేదెలు తీగను తాకడంతో అక్కడికక్కడే మృతిచెందినట్లు బాధిత రైతు వీరారెడ్డి తెలిపారు. మృత్యువాత పడిన గేదేల విలువ రూ.1.2లక్షలు ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. నష్టపరిహారం మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి ఆకారపు కృష్ణయ్య మృతి

కొండమల్లేపల్లి, మే 23 (ప్రభాతవార్త):



కొండమల్లేపల్లిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆకారపు కృష్ణయ్య(46) మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి దేవరకొండ రోడ్డులో తహసీల్దార్ కార్యాలయం ముందు కృష్ణయ్య స్కూటీపై వెళ్లతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడటంతో కృష్ణయ్య మరో వ్యక్తి వెంకటయ్యలను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో దేవరకొండ నుంచి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కృష్ణయ్యను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని పేర్కొన్నారు. పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కృష్ణయ్యకు భార్య ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. కృష్ణయ్య మరణవార్త కొలుముంతల్‌పాడ్‌లో విషాఛాయలు అలుముకున్నాయి. కృష్ణయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మూర్తి పేర్కొన్నారు.

# ఆక్రమణల్లో ఫుట్ పాతులు అవస్థలు పడుతున్న పాదచారులు

**కోదాట టౌన్,ప్రభాతవార్త:**

కోదాడ మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన రహదారి వెంట పాదచర్ల సంచారానికి ఏర్పాటు చేసిన ఫుట్ పాత్‌లు ఆక్రమణలకు గురికావడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి వెంట వివిధ వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఈ దుకాణాల ముందు పలువురు చిరు వ్యాపారులు తోపుడుబండ్లుతో వ్యాపారాలను నిర్వహించడంతో వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన ప్రజలు బిటి రోడ్డుపై నడవాల్సి వస్తుంది. దీంతో పలుసార్లు ప్రమాదాలకు గురైన సంఘటనలు చోటు చేసుకున్న అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ ఆక్రమణలను అడ్డుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని చెప్పోచ్చు, ప్రధాన రహదారితో పాటు పలు వీధులలో డబ్బా కొట్టును ఏర్పాటు చేసుకొని పాదచర్లకు అసౌకర్యం కల్పిస్తున్న ఎలాంటి చర్యలకు మున్సిపాలిటీ అధికారులు



కానీ, ట్రాఫిక్ పోలీసులు కానీ చర్యలు తీసుకోవడం లేదు. దీంతో పట్టణంలోని పలు వీధులలో సంచరించేందుకు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ప్రధానంగా అత్యంత రద్దీగా ఉండే బాలికల పాఠశాల వద్ద ఖమ్మం రహదారి వద్ద ఈ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కోదాడ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటిని తొలగించాల్సింది, అయినప్పటికీ అధికారులు నేటి వరకు రహదారులను ఆక్రమించుకొని ఏర్పాటు చేసిన ఏ ఒక్క డబ్బా కొట్టును తీసిన దాఖలు లేవు. కోదాడ ఎర్రగుంట చెరువుపై ఏర్పాటు చేసిన వంతెనపై పాదచర్ల తిరిగేందుకు ఏర్పాటు చేసిన స్థలం సైతం ఆక్రమణకు గురికావడంతో బీటీ రోడ్డుపై పాదచారులు నడవాల్సిన పరిస్తితి నెలకొంది. ఈ వంతెన కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ ఎవరూ వీటిపై చర్యలకు ఉపక్రమించడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు పాదచారుల సంచారానికి ఆటంకం కలిగిస్తున్న ఫుట్ పాత్ ఆక్రమణలను తక్షణమే తొలగించాలని పలువురు కోరుతున్నారు. వీటికి తోడు కోదాడ ప్రభుత్వ వైద్యశాల ఎదుట ఏర్పాటు చేసిన డబ్బా కోట్టు వల్ల వైద్యశాలకు వచ్చే వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ నిత్యం ఆ ప్రాంతం నుండి ఆర్డీవో స్థాయి అధికారులు తిరుగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

## కోదాడ వార్త



# రాజకీయ లబ్ది కోసమే ఆరోపణలు

**నడిగూడెం,మే23, ప్రభాతవార్త :**





రాజకీయ లబ్ధి కోసమే బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై ఆరోపణలు చేశారని ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి అన్నారు. నీతి, నిజాయతీకి మారుపేరు అయిన ఉత్తమ్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. క్రమశిక్షణతో మచ్చలేని నాయకుడిగా ఎదిగిన ఉత్తమ్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ప్రజా ఆగ్రహానికి గురి చేసే ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీకి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు భయపడుతున్నాయని అన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

**నడిగూడెం,మే23, ప్రభాతవార్త :**




మండల కేంద్రమైన నడిగూడెంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ గురువారం పరిశీలించారు. కేంద్రాల్లో తగిన సౌకర్యాలు కల్పించారా అనే విషయమై ఆరా తీశారు. మండలంలో 1313 మంది గ్రాడ్యుయేట్‌లు ఓటర్లుగా నమోదు కావడంతో ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో ఎంత మంది ఓటర్లు ఓటు వేయనున్నారో తెలుసుకున్నారు. ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండ తగిన సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ప్రచారం

**నడిగూడెం,మే23, ప్రభాతవార్త :**



మండలంలోని చాకిరాల, శ్రీరంగాపురం, తదితర గ్రామాలలో గురువారం ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని ఎంపీపీ యాపాకుల జ్యోతి మధుబాబు, కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రశ్నించే గొంతుక అయిన మల్లన్నను శాసనమండలికి పంపించేందుకు పట్టభద్రులంతా ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సమస్యలపై పోరాడే శక్తి మల్లన్నకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, సైదులు, మోష, సందీప్, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**మునగాల ప్రభాతవార్త:**



నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు తమ మొదటి ప్రాధాన్యత ఓటుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి వేయాలని మునగాల మండల పరిధిలోని కలకోవ గ్రామంలో కలకోవ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మే 27న జరగనున్న పోలింగ్‌లో పట్టభద్రులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. గ్రామంలో పట్టభద్రులను కలిసి తమ యొక్క ఓటును తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రచారాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పనస శంకర్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అసమర్ధ విధానాలపై తీన్మార్ మల్లన్న అలుపెరుగని పోరాటం చేశారన్నారు. కేసీఆర్ సర్కార్ అక్రమ కేసులు పెట్టినా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేవరకూ పోరాటం ఆపలేదన్నారు. కేసీఆర్ నియంతపోకడలను నిర్భయంగా ప్రశ్నించినందుకు తీన్మార్ మల్లన్నను అనేక ఇబ్బందులకు గురి చేశారని, అయినా వెనుకడుగు వేయలేదని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులని, భార్య బిడ్డలని కూడా హింసించారని అన్నారు. నిరుద్యోగులని ముప్పు తిప్పలు పెట్టిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో క్యూ న్యూస్ ద్వారా తీన్మార్ మల్లన్న ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. ఈ ఉప ఎన్నిక బీఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని.. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టి చట్టసభకు పంపాలని కోరారు. తనగళాన్నే ఆయుధంగా చేసుకొని నిరుద్యోగుల మేలు కోసం మల్లన్న పాటుపడతారని అన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకటన, పారదర్శకంగా పోటీ పరీక్షల నిర్వహణ, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ కల్పన అంశాల్లో పట్టభద్రులకు ఎల్లవేళలా అండగా నిలుస్తారని తెలిపారు. మే 27న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకొని, తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంగరి అప్పారావు, పాతకోట్ల బాలయ్య, పనస సింహాద్రి, కుడుముల వీరయ్య, మాజీ సర్పంచ్ సిర్ర శ్రీనివాస్, తిప్పని వీరయ్య, పనస చిన్న శ్రీను, పులి రాంబాబు, సిద్ధుల వీరయ్య, బొడ్డుపల్లి శ్రీను, పనస తిరుపయ్య, కుడుముల రాంబాబు, మునగలేటి నాగేష్, సోమపంగు రాములు, పనస సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకుల ఇంటింటి ప్రచారం

**నడిగూడెం,మే23, ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి ఉజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు గురువారం ప్రచారం నిర్వహించారు. నడిగూడెం, కేశవాపురం, సిరిపురం, రత్నవరం, తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. పట్టభద్రులను కలిసి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ గెలుపుతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ మాట్లాడుతూ .. నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ కళ్యాణ్, మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, నాయకులు బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, పరబ్రహ్మాచారి, వీరన్న, గురవయ్య, పాపయ్య, ప్రసాద్, బిక్కరాజు,పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**నడిగూడెం,మే23, ప్రభాతవార్త :**నేటి నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నేడు ఉదయం ప్రథమ సంవత్సరం తెలుగు పరీక్షకు 72 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఛీఫ్ సూపరింటెండెంట్ శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు నెంబర్‌లను వేశారు. ఇన్విజిలేటర్‌ల నియామకం పూర్తి చేశారు. వేసవి కాలం దృశ్యా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పరీక్ష కేంద్రంలో మంచినీరు, విద్యుత్, వైద్య సౌకర్యాలను కల్పించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 గంటల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు. పరీక్ష కేంద్రం సమయంలో జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయాలని ఆయన ఆదేశించారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**– రక్తదాన శిబిరంలో పాల్గొన్న 160 మంది**

*నల్లగొండ అర్బన్, మే 23, ప్రభాతవార్త :*

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ వాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలను గురువారం క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల సమక్షంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటీసి వంగూరి లక్ష్మయ్యలు కేక్ కట్ చేశారు. మంత్రి పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డితో పాటు పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. మొత్తం 160 మంది ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి మంత్రి కోమటిరెడ్డిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మని మద్దే సుమన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, కౌన్సిలర్లు జూలకంటి ధనలక్ష్మి



శ్రీనివాస్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, గాలి నాగరాజు, కంచి మధుసూదన్, ఇటికాల శ్రీనివాస్, ఇంతియాజ్ హుస్సేన్, నంద్యాల వీర బ్రహ్మానంద రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ రూపా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, సూరెడ్డి సరస్వతి, ప్రీతి ప్రశాంత్, లలిత తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపుల పేరిట తరగతులు నిర్వహించడం సరికాదు

**స్పెషల్ క్లాస్‌లు నిర్వహిస్తుండగా డిఆర్ఎస్ పాఠశాల ఎదుట ఏబివిపి ఆధ్వర్యంలో ధర్నా**

**దేవరకొండ, మే 23,ప్రభాతవార్త:** మండలంలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న డిఆర్ఎస్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం చట్ట విరుద్ధంగా వేసవికాలంలో కూడా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ స్పెషల్ క్లాస్‌లు నిర్వహిస్తుండగా నిలిపి వేయాలంటూ ఏబివిపి ఆధ్వర్యం లో పాఠశాల ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబివిపి నాయకులు యలమల గోపిచంద్ మాట్లాడుతూ వేసవి సెలవులలో కూడా విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురిచేసి స్పెషల్ క్లాసులు నిర్వహించడం సరైనది కాదని, వేసవి సెలవులు విద్యార్థుల ఒత్తిడిని తగ్గించి మానసిక ఉల్లాసం కొరకు వినియోగించేలా ఉండాలన్నారు. మండే ఎండలలో సమ్మర్ క్యాంపుల పేరిట తరగతులు నిర్వహించడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. దీనిని వెంటనే నిలిపి



వేయాలన్నారు. వేసవి సెలవులలో అకాడమిక్ యాక్టివిటీస్ కోసం విద్యార్థులను బలవంతం చేయడం మంచి పద్ధతి కాదని డిమాండ్‌చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నియమాలకు ఏ ఒక్క ప్రవైట్ పాఠశాలలో సమ్మర్ క్యాంపులను నడిపి విద్యార్థులను ఇబ్బందుల గురిచేస్తే ఏబివిపి చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో హేమచందర్, ఈశ్వర్, యశ్వంతు, మధు,సాయి నందన్, పవన్, సైదులు, అయ్యప్ప తదితరులున్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని శాసనమండలికి పంపించాలి

**రెండు లక్షల పైగా ఇచ్చి, ఉద్యోగులకు ఫిట్‌మెంట్ 70శాతానికి పెంచి పూర్తిస్థాయిలో సహకరించిన బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలి**

*దేవరకొండ, మే 23,ప్రభాతవార్త:*



ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుక రాకేష్‌రెడ్డిని శాసనమండలికి పంపించాలని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. గురువారం దేవరకొండ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రిటైర్డు ఉద్యోగుల సమావేశంలో మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని మాట్లాడుతూ రేవంత్‌రెడ్డికి బుద్ధి రావాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డిని గెలిపించాలన్నారు. గత నాలుపర్యాయాలు కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు లక్షల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ వేతనాలు ఇచ్చి ఫిట్‌మెంట్ 70శాతానికి పెంచి అంగన్వాడీలు, ఆయాలు, ఆశా కార్యకర్తలు హోంగార్డులకు, రిటైర్డు ఉద్యోగులకు పూర్తిస్థాయిలో సహకరించిన బిఆర్ఎస్ పార్టీకి కెసిఆర్‌కు అండగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో రిటైర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింహ, కార్యదర్శి చంద్రమౌళి, బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ తులసిరామ్, లింగయ్య, బిచ్చయ్య, ముదిగొండ హరిదాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

**కట్టంగూర్, మే 23 ప్రభాతవార్త** మండలకేంద్రమైన కట్టంగూర్‌లో బుధవారం రాష్ట్ర రోడ్ల భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరిలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామిగౌడ్, డిసిసి జిల్లా కార్యదర్శి మాద లింగస్వామిగౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, సీనియర్ నాయకులు వల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పెద్ది యాదగిరిగౌడ్, పాలడుగు హరికృష్ణ, కొంపెల్లి యాదయ్యగౌడ్, రెడ్డిపల్లి వీరస్వామి,బొడ్డుపల్లి సైదులు,ముక్కాముల శేఖర్, గట్టిగొర్ల సత్తయ్య, మర్రి రాజరత్నం, చెరుకు శ్రీను, ఐతగోని సైదులుగౌడ్, యర్కల శశిధర్, మునుగోటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పట్టభద్రుల ద్రోహులు

**ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**దేవరకొండ, మే 23,ప్రభాతవార్త:** బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పట్టభద్రుల ద్రోహులని ఎమ్మెల్యే నేనావతు బాలు నాయక్ అన్నారు. గురువారం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగుల కోసం శ్రమించే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి సిరాజ్ ఖాన్, హనుమంతు వెంకటేష్‌గౌడ్, దేవేందర్ నాయక్, కోర రామ్‌సింగ్, యూనుస్, శిరం దాసు, కృష్ణయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.



## నల్లగొండ వార్త

# ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు అల్పాహారం పంపిణీ

*నల్లగొండ అర్బన్, మే 23,ప్రభాతవార్త .*



రాష్ట్ర రోడ్ల భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా 37వ వార్డు ఇంచార్జ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు నంద్యాల వీర బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ నల్గొండ ఎలైట్ ద్వారా పట్టణంలోని ప్రభుత్వప్రధాన ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు వీర బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి మరిన్ని ఉన్నత పదవులు పొందాలన్నారు. ఆసుపత్రిలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా రోగులకు పంపిణీ చేస్తున్న అల్పాహారం నేటికీ 690 రోజులు చేరుకుందని కోఆర్డి నేటర్ కోడే.సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్ పర్సన్ గట్టుపల్లి అశోక్‌రెడ్డి,మలయాల మల్లయ్య,ఉప్పల రవికుమార్ పట్టణంలోని వివిధ సైన్స్ క్లబ్ల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు అభినందనీయం

*నల్లగొండ అర్బన్, మే 23, ప్రభాతవార్త*



లయన్స్‌క్లబ్ ద్వారా డాక్టర్ పుల్లారావు, డాక్టర్ అనితారాణి దంపతులు పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని నల్లగొండ 2 బ్రాంచ్ మేనేజర్ కొండూరు వెంకన్న పేర్కొన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలో యల్ఐసి ఆధ్వర్యంలో ఈపిసిపిలో కార్యక్రమంలో భాగంగా ప్రముఖులను సన్మానించారు. ఈసందర్భంగా డాక్టర్ పుల్లారావు దంపతులను ఘనంగా సన్మానించి వారు పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. డాక్టర్ పుల్లారావు దంపతులు నిరుపేదలకు ఉచిత వైద్యం అందించడంతోపాటు లయన్స్‌క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో రేపాల మధుసూదన్, మోహన్, రమేష్‌గౌడ్, సత్యనారాయణ, శిరీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు బిజెపి అభ్యర్థినే గెలిపించాలి

**మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్**

**కట్టంగూర్, మే 23,ప్రభాతవార్త** వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న బిజెపి బలపర్చిన అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాథాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు మండలవ్యాప్తంగా ప్రేమేందర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ పట్టభద్రులంతా బిజెపి బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలన్నారు. నిరుద్యోగ,ఉపాధ్యాయ సమస్యలపై మండలిలో గళం విప్పాలంటే కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. ఈ ప్రచారంలో బిజెపి మండల కార్యదర్శి నీలం నాగరాజు, బిజెపి నాయకులు తాటిపాముల శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు నకిలి విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చండూరురూరల్,23మే,(ప్రభాతవార్త):**
రైతులు నకిలి విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు సూచించారు. గురువారం చండూరు మండలంలోని వివిధ గ్రామాలలోని రైతులకు విత్తనాలు కొనేటప్పుడు తీసుకోవాల్సి తగు జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రైతులు లైసెన్స్ కలిగి ఉన్న విత్తన డీలర్లవద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, లైసెన్స్ లేకుండా విత్తనాలు అమ్మే వారివద్ద కొనవద్దని సూచించారు. రైతులు నకిలి విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రైతులకు సూచించారు.అదేవిధంగా రైతులు సబ్సిడీలో ఉన్న పచ్చిరొట్ట విత్తనాలు అగ్రో రైతు సేవా కేంద్రం చండూరు, గట్టుప్పల్ నందు అందుబాటులో ఉన్నాయని, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిఖిల్,నాగార్జున ,శ్రీలేఖ, శోభరాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# బీమా చెక్కు అందజేత

**చండూరురూరల్,23మే,(ప్రభాతవార్త):**



చండూరు మండలం బోడంగిపర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి బొమ్మరగోని రామలింగయ్య ఇటీవల మరణించారు. అతనికి బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ 2 లక్షలు రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవరూ అధైర్యపడవద్దని ,ప్రభుత్వం ఉన్నా లేకున్నా పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షుడు కట్కూరి సత్తయ్య, మండల నాయకులు పందుల భిక్షం,చనగాని వెంకన్న, వరికుప్పల సురేష్, వర్కాల అంబేద్కర్, వట్టికోటి శీను, ఉపాధ్యక్షులు రేవెల్లి నరేష్, వర్కాల శంకరయనయ, దోటి నిరంజన్,ఎస్కె సత్తార్, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మూలమలుపు

**చండూరు,23మే,(ప్రభాతవార్త):**
చండూరు పురపాలక నుండి మునుగోడు వైపు వెళ్లే చండూరు వాగు వద్ద మూల మలుపు ఎంతో డేంజర్గా కంపచెట్లతో మూసుకొని ఉన్నది. ఆదమరిస్తే ఎదురుగా వచ్చే వాహనాలు ఢీకొనవచ్చు. మూల మలుపువద్ద కంప చెట్లు ఏపుగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా మూసుకుపోయి ఈ మలుపు ప్రమాదకరంగా ఉంది. ప్రతి రోజు చండూరు నుండి వందలాదిమంది ప్రయాణికులు ఆటోలు, కార్లు,ద్విచక్రవాహనాలు తదితర వాహనాలు ఈ దారిగుండా ప్రయాణిస్తుంటారు.ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఈ మూల మలుపులో ప్రమాదాలు జరిగి క్షతగాత్రులు కావడం, ప్రాణాపాయం జరిగే అవకాశం ఉంది.సంబంధిత అధికారులు స్పందించి దారి కనిపించకుండా ఎత్తుగా పెరిగిన చెట్లను తొలగించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.



# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

**...ఎమ్మెల్యే బాలు నాయక్**



**చింతపల్లి,23మే,(ప్రభాతవార్త):**
దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని బట్లుగూడెం గ్రామంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా గురువారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు బాలు నాయక్.అనంతరం ఆలయ కమిటి సభ్యులు ,గ్రామ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,యువకులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపిపి యాదిగౌడ్, జాల నరసింహారెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, ముచ్చర్ల యాదగిరి,మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, దొంతం సంజీవరెడ్డి,హరి నాయక్, అంగిరేకుల గోవర్ధన్,శ్రీనివాస్ చారి,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు ,కార్యకర్తలు ,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల పల్లెనుండి అయోధ్య రామయ్య సన్నిధికి

**నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త** రామయ్య ఆశీస్సులు ఉంటే ఎవరైనా ఎక్కడికైనా చేరుకుని ఆయన సేవలు చేసుకుంటారని మరోమారు నిరూపితమైంది.మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కోలాటం బృందాలు గత కొన్ని సంవత్సరాలుగా తమ కోటాలతో చెర్వుగట్టు తదితర పుణ్య క్షేత్రాలలో కోలాటాల ప్రదర్శనలు చేస్తూ భగవంతుని సేవలో పాల్గొంటున్నారు.కాగా ఇటీవలి టిటిడి సౌజన్యంతో ఆ బృందాలు గ్రామానికి చెందిన శంకర్ ఆధ్వర్యంలో మహాపుణ్యభూమి అయోధ్య క్షేత్రంలో రామయ్య సేవలో తరించారు.తమ జీవితాలలో ఇది ఎంతో ఆనందకరమైన సంఘటన అని ఆధ్యాత్మిక ఆనందంలో తరించామని బృందం సభ్యులు తమ ఆరందాన్ని వ్యక్తం చేశారు.గురువారం సాయంత్రం అయోధ్యలో తమ కోలాట కళను ప్రదర్శించి భక్తితో రామనామాన్ని జపించారు.



# సజావుగా తెలంగాణ ఎడ్‌సెట్ నిర్వహణ

**నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త** మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రెండవసారి తెలంగాణ ఎడ్‌సెట్‌ను విజయవంతంగా నిర్వహించింది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 79 కేంద్రాల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష రెండు విడతల్లో నిర్వహించారు.రెండు విడతల పరీక్షల ప్రశ్నాపత్రాలను ఎడ్‌సెట్ చైర్మన్ మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతి నవీన్ మిట్టల్ ఐఏఎస్, ఉన్నవిద్యామండలి చైర్మన్ లింబాద్రి, ఆచార్య గోపాల్ రెడ్డి , రిజిస్ట్రార్ అలువాల రవి, ఆచార్య లక్ష్మీ నారాయణ, ఆచార్య రామకృష్ణ, లక్ష్మీకాంత్ రాథోడ్‌లతో కలిసి విడుదల చేశారు.ఉదయం 10 గంటలకు మొదటి విడత, మధ్యాహ్నం 2 గంటలకు రెండవ విడత నిర్వహించారు.మొత్తం 87 శాతం అభ్యర్థులు పరీక్షలకు హాజరయినట్లు పరీక్షల నిర్వాహకులు ఆచార్య తాళ్ళ మృణాళిని, ఎన్సటికా కోఆర్డినేటర్ సభ్యులు డా॥పి.శంకర్‌లు తెలిపారు.



## మునుగోడు వార్త

# కెవిఆర్ హెల్పింగ్ హ్యాండ్స్‌తో పండ్ల పంపిణీ

**మర్రిగూడ,23మే,(ప్రభాతవార్త):**



తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని గురువారం మర్రిగూడ కెవిఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ చైర్మన్ కొడాల మహాలక్ష్మి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందికి, బస్టాండ్‌లో ప్రయాణికులకు పండ్లు, బ్రెడ్, వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు. అనంతరం కెవిఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి, కోఆర్డినేటర్ కొడాల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పేదల పెన్నిధి రాష్ట్ర ప్రజల బాగోగులు ఆకాంక్షించే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి రాష్ట్ర ప్రజల ఆశిస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నయీమ్, నదీమ్, మధు, యూసుఫ్,దేవేందర్,ప్రభుదానం,కొండల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ నూతన ఎంపిపి కోసం సమావేశం

**మర్రిగూడ,23మే,(ప్రభాతవార్త):**
మర్రిగూడ నూతన ఎంపిపి కోసం నేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించబడునని ఎంపిడివో జిసి మున్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నూతన ఎంపిపి ఎంపిక కోసం మండలంలోని అన్ని గ్రామాల ఎంపిటిసిలు సమావేశం అయ్యేందుకు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఉదయం 11గంటలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# సాయి సన్నిధిలో పూజలు నిర్వహించిన ఈటెల

**చింతపల్లి,23మే,(ప్రభాతవార్త):**



చింతపల్లి మండలం సాయి సన్నిధి ఆలయంలో మాజీ మంత్రివర్యులు ఈటెల రాజేందర్, పెద్దపల్లి ఎంపి వెంకటేష్ నేత ప్రస్తుతం నల్లగొండ పార్లమెంట్ ఎంపిగా పోటీ చేసిన శానంపూడి సైదిరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవరకొండలో నిర్వహించే నల్లగొండ, వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వెళుతూ మార్గమధ్యలో బాబా ఆలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీ సాయి సన్నిధి ఆలయచైర్మన్ మంచికంటి ధనుంజయ వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కొమిరిశెట్టి వెంకటయ్య ఊరె కృష్ణయ్య, తడకమళ్ల శ్రీనివాస్, పుల్లారెడ్డి, భాజపా నాయకులు చెనమోని రాములు,శివర్ల రమేష్, వెన్నం శేఖర్, కుకుడపు రామకృష్ణ,గోపిడి అనిల్‌రెడ్డి, బొడ్డు మహేష్, సముద్రాల నగేష్, గొడుగు శ్రీను, పున్న భీమేష్, నాగరాజు, చెనమోని రాజు ,శివ, బండ్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల రూరల్, మే23, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్‌చేసి పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. హ్యాపీ బర్త్ డే కోమటిరెడ్డి లాంగ్ లీవ్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న హాకీ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలోని విద్యార్థులకు, గ్రామస్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, తెలంగాణ మలిదశ ఉద్యమ నేత పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్ధన్ నాయకులు బొడ్డు శ్రీను, జనపాల శ్రీను, కురుపటి లింగయ్య, గుత్తా రవీందర్‌రెడ్డి, ఉయ్యాల నరేష్,



రూపని యాదయ్య, పాకాల దినేశ్, బొంగు శంకరయ్య, బోయ స్వామి, కోరబోయిన విజయ్, రూపని ఎల్లయ్య, అనంతుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా బాల నరసింహుని కళ్యాణం

**చిట్యాల మే23, ప్రభాతవార్త:**



చిట్యాల పట్టణ శివారులోని శ్రీ బాలనర్సింహ్మస్వామి కళ్యాణోత్సవాలను కన్నుల పండువగా నిర్వహించారు. అంతకు ముందు గరుడ ముద్ద, శ్రీ లక్ష్మినర్సింహ్మస్వామి హోయం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీ ఆండాలు సహిత బాలనర్సింహ్మ స్వామి ఉత్సవాల విగ్రహాలకు కల్యాణోత్సవంను అర్చకులు దౌలతాబాద్ వాసుదేవశర్మ, ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ కాకులారపు బొర్రారెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. కల్యాణోత్సవానికిగాను బంగారు పుస్తె మెట్టెలు, వెండి యజ్ఞపవీతంను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అందజేశారు. కల్యాణోత్సవాన్ని గుమ్మి వెంకటపాపిరెడ్డి నిర్మల దంపతులు నిర్వహించగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గోవాడ శ్రీనాథ్ సౌజన్య దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య, గుండెబోయిన సైదులు యాదవ్, రంగా వెంకన్న, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.




## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు

**నకిరేకల్, మే 23, ప్రభాతవార్త :**



గురువారం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి జన్మదిన సందర్భంగా తటికల్ గ్రామం నందుగల వృద్ధాశ్రములో వృద్ధులతో కేక్ కట్ చేయించి వారికి అన్నదానము పండ్ల పంపిణీ చేసిన దైద రవీందర్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కర్యాక్రమంలో పాల్గొన్న నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు యూనుఫ్ వంటపాక నక్షత్ చనగాని రాజశేకర్ పందిరి సతీష్ వంటపాక యాదగిరి నల్లగొండ మహేష్ దాసరి చంద్రయ్య ఏర్పుల రవి దైద సురేష్ చనగాని నాగరాజు నల్లగొండ సాయి ప్రవీణ్ రాజు రాపోలు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

**కేతేపల్లి, మే23, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను కేతేపల్లి మండల కేంద్రంలో కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బీరంజాన్ రెడ్డి, అక్కనపల్లి నాగచారి, మారగోని పున్నయ్యగౌడ్, జటంగి నాగయ్య, కాంగ్రెస్‌పార్టీ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న మందకృష్ణ మాదిగ

**కేతేపల్లి, మే23, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండల బండెపాలెం గ్రామానికి చెందిన ఎంఎస్‌పి నల్లగొండ జిల్లా కార్యదర్శి వంగూరి ప్రసాద్ మాదిగ కుమార్తె కుమారుల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం కార్యక్రమం నకిరేకల్ పట్టణ కేంద్రంలో కమల్ గార్డెన్స్ జరిగిన కార్యక్రమానికి ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ విచ్చేసి చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్‌పి నల్లగొండ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

**కేతేపల్లి, మే23, ప్రభాతవార్త:**
కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన మాదాసు నాగరాజు కుమార్తెల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.



## ఘనంగా మంత్రి కోమటిరెడ్డి జన్మదిన వేడుకలు

**చిట్యాల, మే23, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన వేడుకలను చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కందిమల్ల శిశుపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినరసింహ, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్రా మోహన్‌రెడ్డి, ఇబ్రహీం, రెముడాల మధు, గోవర్ధన్, బోడ స్వామి, గోలి గణేష్, సిలివేరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి

**చిట్యాల రూరల్, మే23, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డిదయాకర్‌రెడ్డి గురువారం మంత్రుల నివాసంలోని ఆయన ఇంటికి వెళ్లి మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉండాలని, ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**చిట్యాల రూరల్, మే23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినం సందర్భంగా చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినరసింహ, వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి నాయకులు గుత్తా వెంకట్ రమణారెడ్డి, దేశబోయిన లింగస్వామిలు గురువారం మంత్రల నివాసంలో ఆయన ఇంటికి వెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసిశాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.



# కన్నుల పండువగా నృసింహుని తిరు కళ్యాణ మహోత్సవాలు

- మట్టపల్లికి పోటెత్తిన భక్తులు
- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన పాలక మండలి





మఠంపల్లి మే 23 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి తిరు కళ్యాణ మహోత్సవాల సందర్భంగా బుధవారం అర్ధరాత్రి స్వామివారి తిరు కళ్యాణం(తలంబ్రాలు) కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. ముత్తారం గ్రామానికి చెందిన శ్రీమాన్ బొర్రా వెంకటవాసుదేవాచార్యులు ఆలయ అర చకుల ఆధ్వర్యంలో కళ్యాణోత్సవాలు శాస్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణానికి ముందు శ్రీలక్ష్మినరసింహస్వామి రాజ్యలక్ష్మి అమ్మవార్ల ఉత్సవమూర్తుల ఎదుర్కోళ్ల మహోత్సవం వేద మంత్రపఠనంతో మంగళ వాయిద్యములతో కళ్యాణ మండపం వరకు ఊరేగింపుగా వేలాది మంది భక్తులతో కన్నుల పండువగా జరిగింది. అర్ధరాత్రి 12 గం.లకు స్వామివారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని భక్తులందరు వీక్షించే విధంగా మండపంలో తగు ఏర్పాట్లు చేశారు. యాజ్ఞికులు స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని వేలాది మంది భక్తులు వీక్షిస్తుండగా శాస్రోక్తంగా నిర్వహించారు. నృసింహనామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రా లలోని వివిధ ప్రాంతాల నుండి చెన్నై, తమిళనాడు తదితర ప్రాంతాల నుండి బుధవారం సాయంత్రానికే ఆలయానికి వేలాదిగా భక్తులు చేరుకున్నారు. కళ్యాణాన్ని తిలకించి తరించారు. ప్రత్యక్ష వ్యాఖ్యాతలుగా బ్రహ్మశ్రీ సోమయాజుల లక్ష్మినరసింహశాస్త్రి, కొడవగంటి శ్రీనాధశర్మ, మహదేవశర్మ (సంస్కృత సోదరులు) వ్యవహరించారు. కళ్యాణానికి వచ్చిన భక్తులకు వీక్షించే విధంగా భక్తి విభావరి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. శ్రీమతి పురాణం విజయలక్ష్మి రాజమండ్రి వారిచే శ్రీసీతారామ కళ్యాణం హరికథ, సప్తస్వర నాట్యమండలి హుజూర్‌నగర్ వారిచే భక్తి సంగీతం, బొమ్మారెడ్డి మట్టారెడ్డి ముత్యాలంపాడు వారిచే భక్తి గీతాలు ఏర్పాటు చేశారు. గురువారం ఉదయం ఆలయంలో సుప్రభాతసేవ, సంకీర్తనము, ద్రవిడ ప్రభందన సేవాకాలం, మూల విరాట్‌కు పంచామృతాలతో అభిషేకము, గరుడ వాహనసేవ, నృసింహపాసనము, పద్యపఠనము, వేదపఠనము, భక్తి సంగీతం తదితర కార క్రమాలను నిర్వహించారు. సాయంత్రం స్వామివారి రథోత్సవ కార్యక్ర మం కన్నుల పండువగా జరిగింది.

## పాలకమండలి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు....

స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలక మండలివారు తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్ల ఏర్పాటు, కూ ్యలైన్ల ఏర్పాటు, ప్రసాద విక్రయాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకొని ప్రసాదాలు ప్రతి ఒక్కరికి అందేలా ఏర్పాట్లు, మంచినీటి సౌకర్యం, స్నాన ఘట్టాల వద్ద మహిళలు స్నానాలు ఆచరించేందుకు ప్రత్యేక రూమ్‌ల ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకున్నారు. సా ్వమివారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో క్యూలైన్లు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

## వివిధ కులాల అన్నదాన సత్రాలలో అన్నదానం ..

కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో ఉన్న వివిధ కులాలకు చెందిన 16 అన్నదాన సత్రాలలో ఆయా సత్ర కమిటి సభ్యులు బుధవారం రా త్రి నుండి గురువారం సాయంత్రం వరకు ఉచిత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. సిమెంట్ పరిశ్రమల ఆధ్వర్యంలో మంచినీటి ప్యాకెట్లు, అల్పా హారం, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మఠంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్, మిర్యాలగూడ, కోదాడ బస్‌డిపోల నుండి ఆర్టీసివారు భక్తులకు రవాణా సౌకర్యం ఉండే విధంగా ప్రతి అర్ధగంటకు ఆర్టీసి బస్సులను ఏర్పాటు చేశారు. ఆంధ్రా ప్రాంతం నుండి వచ్చేవారికి దాచేపల్లి, పిడుగురాళ్ల బస్‌డిపోల నుండి బస్‌లను ఏర్పాటు చేశారు. తహసిల్దార్ మంగరాథోడ్ ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఆలయ కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు.





# ప్రజల పక్షాన పోరాడేది బీజేపి

### మాజీ మంత్రి ఈటెల రాజేందర్



మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త : ప్రజల సంక్షేమం కోసం పోరాడేది బిజెపి పార్టీ మాత్రమేనని మాజీ మంత్రి, బిజెపి కేంద్ర నాయకులు ఈటల రాజేందర్ అన్నారు. పట్టణంలోని కెఎల్ఎన్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడం వరకే పరిమితమైందని, అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని అరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం వల్లనే అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిపాలైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు తప్ప ఏమి నెరవేర్చలేదన్నారు. తెలంగాణలో ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల హక్కుల కోసం కొట్లాడే పార్టీ బిజెపి మాత్రమేనన్నారు. ఉద్యోగులు దాచుకున్న పిఎఫ్‌లను కూడా వారి అవసరాల కోసం రిలీజ్ చేయడం లేదని విమర్శించారు. అర్టీసి కార్మికుల కష్టసుఖాలు తెలుసుకోవడంలో విఫలమైందన్నారు. అనంతరం పట్టణంలో పలు ప్రైవేట్ సంస్థలలో పనిచేస్తున్న సిబ్బందిని ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, నల్లగొండ ఎంపి అభ్యర్థులు వెంకటేశం, శానంపూడి సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, ఎడ్ల రమేష్, కౌన్సిలర్ రమాదేవి, రేపాల పురుషోత్తంరెడ్డి, జానకిరాంరెడ్డి, పట్టణ ప్రధానకార్యదర్శి చిలుకూరి శ్యామ్, బంటు సైదులు, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బంటు గిరి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఉరుమడ్లలో సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ అధికారుల బృందం పర్యటన







చిట్యాల రూరల్, మే23, ప్రభాతవార్త: సెంట్రల్ సెక్రటేరియేట్ సర్వీసెస్‌కి ఎంపికైన ఐదుగురు (ట్రైనీ కలెక్టర్స్) అధికారుల బృందం రాష్ట్ర ఎంపిఆర్‌డి హైదరాబాద్ శిక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఈనెల 20వ తేది నుండి పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నాలుగో రోజు శిక్షణలోని అధికారులు ఓం ప్రకాష్ (మినిస్ట్రీ అండ్ ఫ్యామిలీ ఫెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఢిల్లీ), మహితీశర్మ (యూపిఎస్‌సి రాజస్థాన్), సుభాష్ సింగ్ (నీతి అయోగ్ రాజస్థాన్), దేబర్తమాలిక్ (మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ కలకత్తా), ఆయూష్ రాజ్ (మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ క్యాస్టింగ్ పాట్నా)లకు చెందిన శిక్షణాధికారుల బృందం గ్రామంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, వన నర్సరీ, డంపింగ్ యార్డ్, వైకుంఠధామం, ఉపాధిహామీ పనులు, కూలీల సమస్యలు, పండ్ల తోటల నిర్వహణ, వ్యవసాయ పంటల పరిశీలన, రేషన్ డీలర్స్, మహిళ సంఘాల పనితీరు, మహిళ సంఘాలకు బ్యాంకర్లు అందించే రుణాలు, ఆదాయం సమకూర్చుకునే అంశాలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, రైతువేదిక, తపాల కార్యాలయం, సబ్ స్టేషన్, అంగన్వాడీ కేంద్రాల నిర్వాహణ, చిన్నారులకు, బాలింతలకు అందించే పౌష్టికాహారం, క్రీడాకారుల శిక్షణ కేంద్రాలను వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పథకాల నిర్వహణ తీరు, గ్రామస్తులకు అందుతున్న సదుపాయాలను నేరుగా గ్రామస్తులను, ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకొని వివరాలు నమోదు చేసుకున్నారు. అంతేకాకుండా గ్రామం నుండి వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా అందుతున్న సంక్షేమ పథకాల తీరు పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ శిక్షణ అధికారుల పర్యటన ఈనెల 24వ తేదితోముగియనున్నట్లు వారు తెలిపారు. అనంతరం గ్రామంలో సేకరించిన పూర్తిస్థాయి సమాచారాన్ని జిల్లా కలెక్టర్‌కు పూర్తిస్థాయి నివేదిక అందించనున్నట్లు శిక్షణలోని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎంపిడివో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సిద్ధి వీర సోమయ్య, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు దూదిగాను స్వామి, ఉపాధ్యాయులు కోనేటి కృష్ణ, చింత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పేరు గొప్ప .. ఊరు దిబ్బ





మొదటి పేజీ తరువాయి


వాస్తవంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 421 గ్రామపంచాయతీలు ఉండగా .. ఒక్కొక్క స్మశాన వాటిక నిర్మాణానికి గాను రూ.13లక్షల చొప్పున అంచనా నివేదికలు తయారు చేశారు. ఇందులో ఈసీసీ కమిటీ ఆధ్వర్యంలో 108 స్మశాన వాటికలు నిర్మించగా ... ఎంసీసీ పరిధిలో మరో 90 వైకుంఠ దామాలు నిర్మించినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఆలేరు నియోజకవర్గం కేంద్రం అయిన ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో నిర్మించతలపెట్టిన వైకుంఠదామం నిర్మాణాలు మూడు అడుగులు ముందుకు .. ఆరు అడుగులు వెనకకు అన్న చందంగా పనులు సాగుతున్నాయి. నిత్యం నియోజకవర్గ కేంద్రానికి జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాజకీయ కీలక నేతలు పర్యటిస్తున్నా వైకుంఠ దామం నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదు. అలాగే మోటకొండూరు, రామన్నపేట మండలంలో స్మశాన వాటికలు కొన్ని గ్రామాల్లో అసంపూర్తిగా ఆగిపోయాయి. ఇదే ఆత్మకూరు(ఎం) మండలం మోదుకుంట గ్రామంలో వైకుంఠ దామం నిర్మాణం అసంపూర్తిగానే ఆగిపోయింది. ఇదిలా ఉండగా కొండంత లక్ష్యంతో స్మశాన వాటికల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పాటు అందుకు అనువైన వసతులు కల్పించాలని అప్పటి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రతి గ్రామపంచాయతీలో వైకుంఠ దామాల ఏర్పాటుకు లక్షల రూపాయలను మంజూరు చేసింది. జిల్లా పరిధిలో నిర్మించిన వైకుంఠ దామాల్లో ఆశించిన స్థాయిలో నీటి వసతిని కల్పించకపోతుండడంతో లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన వైకుంఠ దామాలతో ఆశించిన స్థాయిలో ప్రజలకు సేవలు అందలేకపోతున్నాయి. కొన్ని గ్రామాలలో వైకుంఠదామాల్లో నీటి వసతి కల్పించకపోయినా కల్పించినట్లు కనికట్టు కాకి లెక్కలు సృష్టించి నిధులు డ్రా చేసారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు. ఇదిలా ఉండగా స్మశాన వాటికల నిర్మాణానికి ఉపాధి హామీ పథకంలో నిధులు విడుదల కావడానికి జరుగుతున్న జాప్యంతో స్మశాన వాటికలను పూర్తి చేయలేకపోతున్నామని గత సంవత్సరం కింద అప్పటి ప్రస్తుత తాజా, మాజీ సర్పంచ్‌లు జిల్లా ఉన్నతాధికారులకు వివరించారు. కాగా జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీల నుంచి రూ.2లక్షల వరకు అడ్వాన్స్‌గా తీసుకుని స్మశాన వాటికల నిర్మాణాలను పూర్తి చేసి ఉపాధి హామీ పథకంలో నింపి రికార్డు వచ్చిన ఈజీఎస్ డబ్బులను తిరిగి సదరు గ్రామపంచాయతీల ఖజానాలో జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలు జ చేశారు. కాగా నిర్మాణాలు పూర్తి చేసి ఉపాధి హామీ పథకం నుంచి అందుకు సంబంధించిన డబ్బులను ఈజీఎస్ పాతాళ ద్వారా సదరు గ్రామపంచాయతీల పేరున ఏర్పాటు చేసిన ఖాతాలో జమ చేశారు. కాగా .. కొన్ని గ్రామాల సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ కార్యదర్శిల సంతకాలను నిధులను విడుదల చేసే చెక్కులపై కౌంటర్



సంతకాలు పెట్టించుకుని విధులు డ్రా చేస్తాతప్ప నేటికి గతంలో అడ్వాన్స్ గ్రామపంచాయతీ ఖాతా నుంచి తవ్‌డ్రా చేసుకునే ఖాతాలో జమ చేయడం లేదన్నా ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల జిల్లా పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, అడ్వాన్స్‌గా డ్రా చేసిన నిధులను తిరిఇ గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయకుండా సొంతనికే వాడుకున్నారన్న ఆరోపణలపై జిల్లా ఉన్నతాధికారులు ఫిర్యాదులు వెళ్ళాయి. ఇందులో ప్రధానంగా గుండాల, మోటకొండూర్, ఆలేరు, తదితర మండలాల్లో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకున్నట్లు సమాచారం. ఇప్పటికైనా కొండంత లక్ష్యంతో ఏర్పాటు చేసి వైకుఠ దామాలల ఓమళిక సదుపాయాలు కల్పించకపోతే పేరు గొప్ప .. ఊరు దిబ్బగానే మారుతాయే తప్ప ప్రజలకు ఆశించిన స్థాయిలో ప్రయోజనం కలుగదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఏ లక్ష్యంతో అయితే గ్రామాల్లో లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిక వైకుంఠధామాల్లో నీటి వసతి కల్పించడంతో పాటు వాటి రక్షణకు ప్రహారీ గోడలు నిర్మించడంతో పాటు స్మశాన వాటికల నిర్మాణాల కోసం అడ్వాన్స్‌గా తీసుకుని నిధులను గ్రామపంచాయతీలో జమ చేయని మాజీ సర్పంచ్‌లపై చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ఏ మేరకు దృష్టి సారిస్తాం వేచిచూడాల్సిందే.














# విద్యతో పాటు విజ్ఞానవంతుల్ని గెలిపించాలి

ప్రశ్నించే గొంతుక బిఆర్ఎస్ అభ్యర్థి రాకేష్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిది మోసగించే గొంతుక

బిజెపి అభ్యర్థి పోటీలో ఉన్నా ప్రజల్లో లేనట్టే

కాంగ్రెస్,బిజెపి రెండు యువతను మోసగించే పార్టీలే

యువతలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలైంది

తొలి ప్రాధాన్యం ఓటు రాకేష్ రెడ్డికి వేయాలి

మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

దేవరకొండ, మే 23, ప్రభాతవార్త: ఈనెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నికలో వరంగల్, నల్లగొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి తొలి ప్రాధాన్యం ఓటు నమోదు చేసి గెలిపించాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌లుకోరారు. గురువారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ బూత్‌స్థాయి నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చీటర్ మల్లన్నను చిత్తుగా ఓడించాలని వారు పిలుపునిచ్చారు. చట్టసభల్లో ప్రశ్నించ



గొంతుకగా నిలిచేందుకు ఉన్నత విద్యావంతుడు సమస్యలపై పోరాడేతత్వం ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాకేష్ రెడ్డికి మొదటి ప్రాదాన్యత ఓటు వేయాలన్నారు. ప్రస్తుతం యువతలో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఈఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మెనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కిందని తెలిపారు. కేవలం 20శాతం మేరకు సాగు అయ్యే సన్న ధాన్యానికి బోనస్ ఇచ్చి దొడ్డు వడ్లకు ఇవ్వమని అనడం అంటే తెలంగాఇణ రైతాంగాన్ని మోసం చేసినట్లేనని వారు ఆరోపించారు. రెండు నెలల నుంచి కళ్లాలలో ధాన్యం ఉండడటంతో రైతుల ఇబ్బందులు పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఎన్నికల ముందు ఓడ మల్లన్న ఎన్నికల అయినాక బోడ మల్లన్న అన్నట్లుగా సిఎం రేవంత్‌రెడ్డి వ్యవహారం ఉందని వారు ఎద్దేవచేశారు. ఈ సమావేశంలో ఎంపిపి మాదవరం సునీత జనార్ధన్ రావు, రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణన రెడ్డి, మండలాల అధ్యక్షులు టివిఎన్‌రెడ్డి, రమావత్ దస్రునాయక్, దొంతము చంద్రశేఖర్‌రెడ్డి, వెలుగురి వల్లపురెడ్డి, లోకసని తిరుపతయ్య, రాజినేని వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

# చెరువు మట్టి అక్రమ దందాను అరికట్టాలి

### రైతుబంధుసమితి జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి

*మిర్యాలగూడ మే 23 ప్రభాతవార్త*

చెరువు పూడికతీత పేరుతో అక్రమార్కులు మట్టిదందా చేస్తున్నారని, తక్షణమే అధికారులు స్పందించి కట్టడి చేయాలనిరైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. గురువారం అయన నివాసంలో విలేకర్లతో మాట్లాడుతూ బిఅర్ఎస్ ప్రభుత్వం భూగర్భ జలాల పెంపుకు ప్రతిష్టాత్మకంగా చెరువుల పూడికతీత చేపట్టిందని, కాగా ప్రస్తుత పాలకులు ఇటుబట్టీలకు మట్టి విక్రయిస్తూ దందా సాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో భూగర్భజలాలు అడుగంటి చెరువులు ఎండిపోయిన తరుణంలో రైతుల పంట పొలాలకు తరలించేందుకు వాడుకోవాల్సిన చెరువు మట్టిని కొందరు వ్యాపారంగా మార్చుకొని అదే పనిగా రియల్‌ఎస్టేట్లు, ఇటుకబట్టీలకు అక్రమంగా తరలిసు_న్నప్పట ికీఅది కారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. చెరువుమట్టి అక్రమ తరలింపుపై సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు, నీటి సరఫరాశాఖ అధికారులతో పాటు మైనింగ్‌శాఖ అధికారులకు తెలియజేసినప్పటికీ స్పందించడం లేదన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంతో పాటు జిల్లాలోని




పలు ప్రాంతాల్లో భారీ యంత్రాలు వినియోగించి చెరువు మట్టి అక్రమదందాయథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ జిల్లా మంత్రులు స్పందించడం లేదన్నారు. ఇటీవల దామరచర్ల మండలంలో ఇద్దరు చిన్నారులుచెరువు గుంతల్లో పడి చనిపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి, ఇసుక దందాను ప్రోత్సహిస్తుందని ఇలాంటివి హేయమైనచర్యలను నియంత్రించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. అయన వెంటి బిఅర్ఎస్ నాయకులు ప్రసాద్‌లున్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

### జిల్లావిద్యాధికారి బిక్షపతి

*మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త*

అమ్మ అదర్శ పాఠశాల కమిటి పర్యవేక్షణలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికనపనులు చేపడుతున్నట్లు జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు. గురువారం మిర్యాలగూడ ఎమ్మార్సీ భవన్‌లోపాఠ్యపుస్తకాల పంపిణీ, స్వయం సహాయక సంఘాల అధ్వర్యంలో యూనిఫామ్ కుట్టు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ విద్య బలోపేతం కోసం ఉచిత పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయడంతో పాటు మద్యాహ్న భోజనం అందిస్తున్నట్లుపేర్కొన్నారు. జిల్లాలో 1280 పాఠశాలల్లో 87015మంది విద్యార్థులకు యూనిఫామ్ కుట్టేందుకు అమ్మ అదర్శ పాఠశాల కమిటిపర్యవేక్షణలో స్వయం సహాయక సంఘాలకు అప్పగించామని, జూన్ 6లోపు ఒక జత యూనిఫామ్ కుట్టి పాఠశాలలకు అందించాలనికోరారు. జూన్ 12న పాఠశాలల పున: ప్రారంభం నాటికి విద్యా ర్థులకు ఉచిత



పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫామ్స్ అందించాలని పేర్కొన్నారు. 80శాతం పాఠ్యపుస్తకాలు మండల వనరుల కేంద్రానికి పంపించామని త్వరగా స్కూల్ పాయింట్‌లకుపంపిణీ చేయాలని కోరారు. విద్యార్థుల నమోదు పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.బాలాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తీర్మాన్ మల్లన్నకు అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంపూర్ణ మద్దతు

### జిల్లా ప్రధానకార్యర్శి రాము

*మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ప్రశ్నించేగొంత ప్రజా ఉద్యమ నాయకుడుతీర్మాన్ మల్లన్నకు అల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్-ఎఐఎఫ్‌బి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అ పార్టీ నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శిపరంగి రాము అన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలోభాగంగా ఇతర పార్టీల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి తీన్మార్‌మల్లన్న అత్యధిక మెజార్టీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. అయన



వెంట ఎండి జలీల్‌బాబా, చెన్నబోయిన నర్సమ్మ, పరంగి శాంతికుమారి, ఎంఎ అజీజ్, ప్రవీణ్‌కుమార్, ఎండి నసీర్‌లున్నారు.

# రెండు దశాబ్దాలుగా భక్తులకు సేవలందిస్తున్నాం

*మఠంపల్లి మే 23 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీలక్ష్మినరసింహస్వామివారి తిరు కళ్యాణోత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు ప్రతి ఏటా ఎన్‌సిఎల్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని పరిశ్రమ ప్రెసిడెంట్ చక్రధర్ అన్నారు. గురువారం మట్టపల్లిలో వైద్య శిబిరాన్ని సందర్శించి అనంతర విలేకరులతో మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పరిశ్రమ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా బిపి, షుగర్, రక్త పరీక్షలతోపాటు వివిధ రకాల జనరల్ పరీక్షలు నిరహించి రూ.40 వేల విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్య శిబిరాన్ని బోర్డ్స్ వైస్ ప్రెసిడెంట్ రఘువర్మ ప్రారంభించగా బ్లూ క్రాస్ లేబొరేటరీస్, రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిజిఎం సతీష్‌కుమార్, మేనేజర్



దస్తగిరిరెడ్డి, వైద్యాధికారి శ్రీహరిరావు, పరిశ్రమ ప్రతినిధులు ఉన్నారు.

## మిర్యాలగూడ వార్త

# అక్రమ నిర్మాణలు చేస్తే కఠిన చర్యలు

### అర్డీఓ శ్రీనివాస్‌రావు

*మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త*



చెరువు శిఖ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ అర్డీఓ శ్రీనివాస్‌రావుహెచ్చరించారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి చెరువులో మట్టి తరలింపుతో పాటు నిర్మాణాలనుతహశీల్దార్ హరిబాబుతో కలిసి పరిశీలించి మాట్లాడారు. అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుమంటానిహెచ్చరించారు.

# తీర్మాన్ మల్లన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

*మిర్యాలగూడ, మే 23 ప్రభాతవార్త*



నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీర్మాన్ మల్లన్న గెలుపు కోసం గురువారం దామరచర్ల మండలకేంద్రంలో కాంగ్రెస్‌మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కందుల నర్సింహ్మారెడ్డి అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్ లిస్ట్ ప్రకారం పట్టభద్రుల ఓట్లు కలిగిన ఇళ్ల వద్దకు వెళ్లి తీర్మాన్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అరు గ్యారంటి పథకాలు, అగస్టు నాటికి రైతుల కోసంరెండు లక్షల రుణమాఫీ అందజేయడం కాంగ్రెస్‌కే సాధ్యమన్నారు. అయన వెంట గాలి విజయ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, అనిపిరెడ్డి, భరత్‌రెడ్డి, అనిల్, నవీన్, భరత్, సాయిరెడ్డిలున్నారు.

# విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీవెంకటేష్‌గౌడ్‌ను కలిసిన

*మిర్యాలగూడ,23మే,ప్రభాతవార్త:*

జెఎన్‌టియు విసిగా బుర్ర వెంకటేష్‌గౌడ్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా వెంకటేష్‌గౌడ్‌ను గురువారం సెక్రటేరియట్ తన చాంబర్‌లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ మరాృదపూర్వకంగా కలిసి పూల బొకె అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి

### కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు దొంగరి గోపికృష్ణ



**పెన్‌పహాడ్,23మే,ప్రభాతవార్త:**

ఈ నెల 27న నిర్వహించనునన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్)కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు దొంగరి గోపికృష్ణ పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. గురువారం గోపికృష్ణ మండల కేంద్రంలో మాజి మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. తీన్మార్ మల్లన్న తన గళం,కలంతో తెలంగాణ ప్రజలను ఉత్తేజ పరిచారని, గత ప్రభుత్వ తప్పిదాలను ఎండగట్టారన్నారు. అలాంటి వ్యక్తి ఎమ్మెల్సీగా ఎన్నికైతే పట్టభద్రుల సమస్యలపై ,రాష్ట్ర సమస్యలపై శాసన మండలిలో తన గళాన్ని వినిపిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని,ఆగష్టు నాటికి 2 లక్షల రుణమాఫీ చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుముఖంగా ఉన్నారని అంతేకాకుండా రేషన్ కార్డులు అందించేందుకు ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మజ్జిగపు నర్సిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు జూకూరి గాంధీ, శేఖర్,చరణ్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను పరిశీలించిన పిడి

**పెన్‌పహాడ్,23మే,ప్రభాతవార్త:**

మండలంలోని లింగాల గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులలో భాగంగా ఫారం పాండ్ పనులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కూలీలందరికీ పని కల్పించాలని,పనుల వద్ద వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని, పనులకు ఒకరికి బదులు ఒకరు రావద్దని పనులకు హాజరైన వారికి మాత్రమే హాజరు వేయాలని సంబందిత అధికారులకు సూచించారు.అనంతరం మస్టార్ రోల్ చేసి పని వివరాలను , కూలీలకు అందుతున్న వేతనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశ్వర్‌రావు, ఏపివో రవి, ఈసి మహేష్, టిఏ వెంకటేశ్వర్లు, కార్యదర్శి రమేష్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, కూలీలు,తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణం కమనీయం రమణీయం

### కన్నుల పండగగా శ్రీవారి కళ్యాణ మహోత్సవ వేడుకలు

**త్రిపురారం,23మే,ప్రభాతవార్త:**

మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న కోరిన భక్తుల కొంగు బంగారమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీమాన్ రయ్యాల ఫణికువ రారాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సంప్రదాయబద్ధంగా ,శాస్త్రోక్తంగా కన్నుల పండుగగా జరిగింది.ఎన్నో శతాబ్దాల చారిత్ర పాశిష్టం కలిగిన ఈ దేవాలయం దాతల సహకారంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ పర్యవేక్షణలో దినదినాభివృద్ధి చెందుతుంది.ఈ నెల 21నుండి 25 వరకు నిర్వహించే స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన కళ్యాణ మహోత్సవం ధర్మకర్తలు,పుణ్య దంపతులు, దాతలు, భక్తుల కోలాహలం మద్య కడు రమణీయంగా నిర్వహించారు. ఆకర్షణీయంగా ,సుందరంగా అలంకరించిన అశ్వవాహనంపై అమ్మవారిని పల్లకిలో సంప్రదాయ మంగళ వాయిద్యాల మద్య కోలాటాలతో స్వామివారి మాలధారణతో కూడిన భక్తుల ఊరేగింపుగా లోక కళ్యాణార్థం ముందుగా లక్ష్మీనారాయణ ఇష్టి యజ్ఞం



నిర్వహించారు. కళ్యాణ మహోత్సవ వేడుకు సందర్భంగా గ్రామంలో బంధుమిత్రుల రాకతో పండుగ వాతావరణం నెలకొంది.ఆద్యంతం ఆధ్యాత్మిక శోభతో పండుగ వాతావరణంలో జరిగిన ఈ వేడుకల్లో పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం వెంకటేశ్వర అగ్రో సర్వీసెస్ ఆధ్వర్యంలో మహాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

### మండల పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం

**నిడమనూరు, మే 23, ప్రభాతవార్త:**

ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంకతి సత్యం అన్నారు. గురువారం నిడమనూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. పట్టభద్రుడు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని అయన కోరారు. నిరుద్యోగుల సమస్యల పట్ల పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్న తీన్మార్ మల్లన్నను గెలిపించడం ద్వారా వారి సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామంలో పట్టభద్రులను కలిసి మల్లన్నను గెలిపించాలని అయన సూచించారు. సమావేశంలో తీన్మార్ మల్లన్న టీమ్ ఇన్‌చార్జి రవి, మట్టారెడ్డి, నర్సింగ్ విజయ్, ఉన్నం చిన్న వీరయ్య, కుందూరు లక్ష్మారెడ్డి, విశ్వనాధుల రమేష్, కుంచెం సతీష్, కొండ శ్రీనివాసరెడ్డి, ముంగి శివమారయ్య, మేరెడ్డి వెంకటరమణ, శివ, పోలె రవి, కరుణాకర్ తదితరులు ఉన్నారు.



## సూర్యాపేట వార్త



# వైభవంగా శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవములు

**మేళ్లచెరువు మే 23 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, వెంకటరామాపురంలో, వివిధ గ్రామాలలో, పరిశ్రమ కాలనీలలో గల ఆలయాలలో బుధవారం రాత్రి 11 గం.ల నుండి గురువారం ఉదయం 4 గం.ల వరకు శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, జి లకర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు, గుడిసేవలు, హారతులు, విశేష అర్చనలు,పూజలు శాస్రోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూ ర్తి శర్మ, భాను కిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, రంగభట్టరాచార్యులు, వా సుదేవాచార్యులు, వెంకట ప్రసాదాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

**మేళ్లచెరువు మే 23 ప్రభాతవార్త**

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవలు, హారతులు, పంచామృత అభిషేకమలు, దైవనామస్మరణ భజనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తిరుకళ్యాణోత్సవం

**ఆత్మకూర్(ఎస్),23మే,ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని శ్రీ భూగోదా సమేత చెన్నకేశవస్వామి ఆలయ వార్శిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి స్వామి అమ్మవార్ల తిరుకళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాజ్ఞికులు కారంపూడి అనంతాచార్యస్వామి ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉదయం 6 గంటలకు ప్రాత:ఆరాధన, ద్వార తోరణం పూజ,కుంభారాధన,బలిహరణ, గరుడహోమం, ధ్వజారోహణం, గురడముద్ద, ఆరగింపు, తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం 6:30 కి నిత్యహోమం, రాత్రి స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదలకు, అనాధాశ్రమానికి ఆర్థిక సహాయం

**హుజూర్‌నగర్‌టౌన్ మే 23 ప్రభాతవార్త**

ప్రపంచ ఆధ్యాత్మిక గురువు మాస్టర్ చోవా కోక్‌సూయి వరల్డ్ ప్రాణిక్ హీలింగ్ సెంటర్ ఫౌండేషన్ హుజూర్‌నగర్, సూర్యాపేట శాఖల ఆధ్వర్యంలో గురువారం వైశాఖ బుద్ధ పూర్ణిమ సందర్భంగా పలువురు పేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్పీ కాలువ కట్టల సమీపంలో ఉన్న బుడగ జంగాల మూడు కుటుంబాల వారికి 75 కేజీల బియ్యం, పండ్లు, అలాగే సూర్యాపేటలో ఉన్న అన్నపూర్ణ మానసిక వికలాంగుల ఆశ్రమానికి 15 కేజీల నూనె, 25 కేజీల పంచదార, 11 కేజీల రవ్వ మొత్తంగా రూ.3,116లు విలువ గల వస్తువులను అందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రాజేష్, అంజయ్య, వెంకటే శ్వర్లు, కనకారావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కళ్యాణ మహోత్సవ వేడుకలు

<u>*గుండాల ప్రభాతవార్త:*</u>

పెద్దపడిశాల గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెద్ద పడిశాల గ్రామంలో ఉన్న పురాతన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దాతల సహకారంతో ఆలయాన్ని సర్వంగసుందరంగా తీర్చిదిద్ది గ్రామస్తుల సహకారంతో స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితులు వానమాముల కృష్ణమోహనాచార్యుల బృందంచే కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వేశ్వర ఆరాధన పుణ్యావచనం, కళ్యాణ వైభోగాన్ని ఆగమ పద్ధతుల్లో సన్నాయి, డోలు వాయిద్యాల నడుమ కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి సర్వ



సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో డేగల శ్రీనివాస్, స్వర్ణ లత, గోలి లక్ష్మయ్య, సువర్ణ, గోలి యాదగిరి, లక్ష్మి, తోట వాసుదేవ్, స్వప్న, కడారి ఐలయ్య, నరసమ్మ, గొట్టి వెంకటేష్, విజయ పాల్గొన్నారు.

# కరుడు గట్టిన పాత నేరస్తుడు దారుణ హత్య

### తనను చంపేస్తాడనే భయంతో ముందే అంతమొందించిన నిందితులు

### -భువనగిరి రూరల్ పోలీసుల అదుపులో నిందితులు

<u>*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*</u>

మండలంలోని పచ్చర్లబోడు తండాలో ఓ పాత నేరస్తుడు కునుసోతు లింగు(45) దారుణ హత్యోదంతం కలకలం రేపింది. అదే గ్రామానికి చెందిన బానోతు దేవిసింగ్ అనే వ్యక్తిని చంపేస్తానని బెదిరించడంతో.. భయపడ్డ దేవ్ సింగ్ ముందే పాత నేరస్థుడిని అంతమొందించిన్నట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే భువనగిరి మండలం పచ్చర్లబోడుతండా గ్రామానికి చెందిన కునుపోతు లింగు(45) తన కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నారు. అదే గ్రామంలో బానోతు దేవిసింగ్, పానుగోతు నరేష్ తమ కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నారు. గత కొన్ని రోజులుగా కునుసోతు లింగు చెల్లితో బానోతు దేవిసింగ్ అనే వ్యక్తి అక్రమ సంబంధం ఏర్పరుచుకున్నారనే నేపథ్యంలో తరచూ కునుసోతు లింగు అనే వ్యక్తి తనను చంపేస్తానని బెదిరించేవాడని, అలా బెదిరించడంతో 2024 జనరిలో తీవ్ర భయాందోళనలకు గురైన దేవిసింగ్ తన స్నేహితుడు పానుగోతు నరేష్ సహాయంతో కుసోతు లింగును హత్య చేసి అంతమొందించి గ్రామ శివారులో ఉన్న మూసి నది పక్కన చెట్ల పోదలల్లో పడేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం కేసు తనపై రాకుండా లింగు చెల్లిలతో భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు కోసం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో అనేక సార్లు అనుమానంతో విచారణ చేపట్టిన భువనగిరి రూరల్ పోలీసులు బానోతు దేవిసింగ్‌ను అనుమానించి నిందితులను గురువారం భువనగిరి రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. దీంతో భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగ కునుసోతు లింగు హత్య చేయబడ్డాడు అనే సమాచారం గ్రామంలో తెలియడంతో పచ్చర్లబోడుతండాలో కలకలం సృష్టించింది. దింతో వారి కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగ చనిపోయిన పాత నేరస్తుడు కునుసోతు లింగు చావుపై వారి కుటుంబ సభ్యులు పలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నింధితులను విచారించి చావుకు గల కారణాలు తెలుపాలని డిమాండ్ చేస్తున్నారు.



# మొదటి ప్రాధన్యత ఓటుతో ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి

### లేరు నియోజకవర్గం ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ కదూరి కరుణ

<u>*ఆలేరు ప్రభాతవార్త:*</u>

ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రేమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని బీజేపీ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ పాధురి కరుణ పట్టభద్రులకు పిలుపునిచ్చారు. గురువారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి నిజమైన ప్రశ్నించే గొంతు అని, మండలిలోకి పంపితే నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నపై ఎన్నో ఆరోపణలు ఉన్నాయని, అది ప్రశ్నించే గొంతు కాదని అమాయకులను బెదిరించే గొంతు అని అన్నారు. రెండుసార్లు అవకాశం ఇచ్చినా పట్టభద్రులకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి



ఏమిచేయలేకపోయారని, మళ్ళీ అలాంటి వారికి అవకాశం ఇస్తే గ్రాడ్యుయేట్స్‌కి అన్యాయం జరుగుతుంది అన్నారు. గ్రాడ్యుయేట్స్ అందరూ ఆరోపించి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అనంతరం పట్టభద్రులను కలిసి బీజేపీ అభ్యర్థిని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, దాసరి మల్లేశం, ఓబీసీ జిల్లా కార్యదర్శి కమిటీకారి కృష్ణ, పట్టణ అధ్యక్షులు నంద గంగేష్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కళ్లెం రాజు, సృఝున్, బడుగు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి లేని పట్టభద్రులకు నిరుద్యోగ భృతి చెల్లించాలి

<u>*ప్రభాతవార్త బొమ్మలరామరం:*</u>

డిగ్రీ పూర్తి చేసినా ఉద్యోగం ఉపాధి లేని వారికి నిరుద్యోగ భృతి చెల్లించాలని పట్టభద్రుల సంఘం మండల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కంద్రంలో మండల స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం మండలం కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మండల కేంద్రంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, స్వయం ఉపాధి కోసం ఎలాంటి షరతులు లేకుండా 10 లక్షల వడ్డీ లేని రుణం మంజూరు చేయాలని, మండల కేంద్రంలో గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసి కాంపిటీటివ్ ఎగ్జామ్స్ స్టడీ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని కోరారు. స్థానిక పరిశ్రమల్లో డిగ్రీ పూర్తి చేసిన వారికి 50 శాతం స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, ముఖ్యంగా బొమ్మలరామారం మండల కేంద్రంలో డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్, పీజీ కాలేజీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై భవిష్యత్తులో పట్టభద్రులంతా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం మండల కన్వీనర్ మైలారం జంగయ్య, కోకన్వీనర్లు కొడిమాల శ్యాంసుందర్ రెడ్డి, ఎలబోయిన శ్రీహరి, గుల్లని మహేష్, వడ్యా రమేష్, జె.విజయరాజు, ఏ.విశ్వనాథ్, నాగరాజు, అనిల్, విశ్వరూప్ పాల్గొన్నారు.







# రాకేష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

<u>*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*</u>



వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రులు ఎన్నికల్లో భాగంగా గురువారం భువనగిరి పట్టణంలో బ్యాంక్ ఉద్యోగస్తులను, డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులను కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టితో గెలిపించగలరని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ ఇబ్రహీం, పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్, మండల అధ్యక్షుడు జనగాం పాండు, డాక్టర్ జడల అమరేందర్, కొలుపుల అమరేందర్, నీల ఓంప్రకాష్ గౌడ్, అజీమ్, పంగరెక్కల స్వామి, సూరజ్, బబ్లూ, సుభాష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణ గిరి ఆలయంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

### -నాణ్యమైన ముడి సరుకును వినియోగించాలి

<u>*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*</u>



పట్టణంలోని స్వర్ణ గిరి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఫుడ్ స్టేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ ఎం.సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు గురువారం ఆకస్మికంగా సందర్శించి, ఆలయంలో అన్నప్రసాదాలు తయారు చేసే విభాగాలను పరిశీలించారు. ప్రసాదాలు తయారుచేసే వారికి యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. ప్రసాదాలు తయారు చేసేవారు పరిశుభ్రంగా ఉండాలని, తలకు టోపీ, చేతులకు గ్లౌజెస్, మూతికి మాస్కు పెట్టుకుని తయారు చేయాలని హెచ్చరించారు. తయారు చేసే గది శుభ్రంగా ఉంచాలని ప్రతిరోజు గదులను శుభ్రం చేస్తూ ఉండాలని, ఎలుకలు, బొద్దింకలు కీటకాలు లోపలికి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏరోజు ప్రసాదాలు అదే రోజు చేసి విక్రయించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు వినియోగించే ఆహార పదార్థాల ఎక్స్‌పైరీ డేట్‌ను కూడా గమనించాలని తెలియజేశారు. ప్రజలకు అందించే ఎలాంటి ఆహార పదార్థాలైనను శుభ్రంగా ఆరోగ్యవంతంగా ఉండేటట్లు చూసుకోవాలని యాజమాన్యానికి సూచించారు.

# బియ్యం పంపిణీ

<u>*ఆలేరు ప్రభాతవార్త:*</u>

ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకుని సంఘమిత్ర సేవా సమితి సంస్థ ఫౌండర్ బోట్ల సంపత్ ఆధ్వర్యంలో గురువారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తేరాల శంకర్, ఓబీసీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి అంకం రాజు, గడ్డం సందీప్, వాసం కిషోర్, ములుగు రాజు, మాస పేట రాజు, అంకిరెడ్డి శీను పాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో అన్నమాచార్య జయంతి

## భక్తులను అలరించిన సంకీర్తనలు

*నేరేడుచర్ల మే 23 ప్రభాతవార్త*

తెలుగు పదకవితాపితామహుడు, తొలి తెలుగు వాగ్గేయకారుడు శ్రీతాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి, గౌతమబుద్ధుని జయంతి మహోత్సవాలను నేరేడుచర్లలోని శ్రీకోదండరామాలయంలో అన్నమయ్య భావవాహిని ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య, గౌతమబుద్ధుని చిత్రపటాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, కళాబృందం గాయనీ





గాయకులు ముడుంబై దామోదరాచార్యులు, నాగేందర్‌లు అన్నమయ్య, శ్రీరామదాసు, త్యాగయ్య సంకీర్తనలను ఆలపించి భక్తులను అలరించారు. అన్నమయ్య కీర్తనలతో భక్తులు మైమరిచిపోయారు. ఈ కార్యక్రమంలో శ్రీకోదండ రామాలయ శాశ్వత ధర్మకర్త రాచకొండ రామచంద్రరావు, ఆలయ కమిటి చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరినె అరుణకుమారి, జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వాసవిక్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మినరసింహారావు, కోశాధికారి తాళ్లూరి శ్రీనివాస్, వనితా క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, పట్టణ మహిళ సంఘం అధ్యక్షురాలు కందిబండ వాసంతి, సోమప్ప ఆలయ కమిటి మాజీ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాసరావు, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరు నటరాజ్, రాచకొండ నాగమాధవరావు, ఉప్పల కృపాకర్, రాచకొండ మధు, పులిజాల వెంకటరమణారావు, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, రాచకొండ నరేష్, మాశెట్టి సైదయ్య, పాల్వాయి గోపాలకృష్ణ, బొడ్డుపల్లి సుందరయ్య, బాలన కృష్ణయ్య, జెట్టి వెంకన్న, మచ్చ మోహన్, లింగబోయిన రామకృష్ణ, పరమేశం, కిరణ్, కందిబండ హరి, లూకాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి పంచామృత అభిషేకాలు

*హుజూర్‌నగర్‌రూరల్ మే 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవస్థానంలో గురువారం వైశాఖ పౌర్ణమిసందర్భంగా శ్రీస్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంత పద్మనాభస్వామివారికి, ఉత్సవమూర్తులకు ప్రత్యేకంగా అభిషేకాలు విశేషంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంఛార్జ్ కార్యనిర్వహణ అధికారి పి.వెంకటచలపతి, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, అపర్ణ, గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని గణేష్, యరగాని ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ప్రశ్నించే గొంతుకను గెలిపిద్దాం

*హుజూర్‌నగర్‌టౌన్ మే 23 ప్రభాతవార్త*

బ్లాక్ మెయిలర్లకు చట్టసభలో అడుగుపెట్టే అవకాశం ఇవ్వవద్దని ఎన్నికల సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. హుజూర్‌నగర్‌లో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మద్దతుగా పట్టభద్రుల ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంటెద్దు నర్సింహారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి పేరు చెపితేనే అందరు భయపడేలా ఉన్నారని ఒక బ్లాక్ మెయిలర్‌కు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చి ఆ పార్టీ సిద్ధాంతాన్ని బయట పెట్టుకున్నారని అన్నారు. చట్టసభలలో ప్రజల వాణి వినిపించే వారే కావాలని, పచ్చి బూతులు మాట్లాడే వారికి అవకాశం ఇవ్వకూడదన్నారు. నిరుద్యోగ యువతకు ఆరు నెలలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తునే వస్తుందని, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు కావడం లేదని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకి పట్టం కట్టాలని ఆ ప్రశ్నించే గొంతు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డి అని..ఎమ్మెల్సీ



ఎన్నికల్లో రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి కొప్పుల సైదిరెడ్డి, బెల్లంకొండ అమర్, జక్కుల నాగేశ్వరరావు, నగేష్‌రాదోడ్, దొడ్డా నర్సింహారావు, పచ్చిపాల ఉపేందర్, రాంబాబు, ముఖ్య నాయకులుపాల్గొన్నారు.

## వృద్ధురాలు అదృశ్యం

*హుజూర్‌నగర్‌రూరల్ మే 23 ప్రభాతవార్త*



వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన హుజూర్‌నగర్ మండల పరిధిలోని వేపలసింగారం గ్రామంలో చోటు చేసుకుంది. హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం వేపలసింగారం గ్రామానికి చెందిన ధరావత్ కోటమ్మ (75) గత కొద్ది రోజులనుండి అదే గ్రామంలోని తన పెద్ద కుమార్తె తేజావత సుశీల ఇంటి వద్ద ఉంటుంది. మే 17న సుశీల తన సొంత పనుల నిమిత్తం హుజూర్‌నగర్ పట్టణానికి వచ్చింది. తిరిగి ఇంటికి వెళ్లి చూడగా ఆమె తల్లి కోటమ్మ ఇంటిలో లేకపోవడంతో చుట్టుపక్కల బంధువుల ఇంటిలో వెతికినా ఆమె ఆచూకి లభించలేదు. దాంతో ఆమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో గురువారం కేసు నమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

## పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

*హుజూర్‌నగర్‌రూరల్ మే 23 ప్రభాతవార్త*



పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరుతూ హుజూర్‌నగర్ ఎంపిపి గూడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలపరిధిలోని లకవరం, అంజలీపురం, అమరవరం, మర్రిగూడెం గ్రామాలలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి గూడెపు శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దల సభలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకు పట్టభద్రులైన మేధావులు కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు జగదీష్‌రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ విజయ్ యాదవ్, ముఖ్య కాంగ్రెస్ నాయకులు చక్కర వీరారెడ్డి, సైదులు, చామకూరి గురుపాదం, వీర నాగిరెడ్డి, గురవారెడ్డి, అజ్మతుల్లా, కార్యకర్తలు, పట్టభద్రులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### తహసిల్దార్ జ్యోతి

*మేళ్లచెరువు మే 23 ప్రభాతవార్త*



స్థానిక జిల్లా పరిషత్ ఆవరణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని గురువారం తహసిల్దార్ జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని అన్నారు. మేళ్లచెరువు మండలంలో 960 మంది పురుష ఓటర్లు, 374 మంది మహిళలు మొత్తం 1334 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, వీరంతా ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటువేసి తమ తమ ఓటు హక్కును వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావుతోపాటు పలువురు ప్రభుత్వ సిబ్బంది ఉన్నారు.

## తోటం చెరువు ఆక్రమణను తొలగించాలి

### చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

*మేళ్లచెరువు మే 23 ప్రభాతవార్త*



మండలంలోని హేమ్లా తండా గ్రామ పంచాయితీ పరిధిలోగల రాగాపురం తోటం చెరువును పలువురు ఆక్రమించుకున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు స్థానిక రైతులు కోరుతూ మండల అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. చెరువు ఆక్రమణల వల్ల నీటి నిల్వలు తగ్గిపోతాయని, చెరువు కింద ఉన్న పొలాలకు తీవ్ర నష్టం జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు హరిబాబు, వీరయ్య, నర్సింహారావు, చంద్రయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

*మేళ్లచెరువు మే 23 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్‌అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మేళ్లచెరువు మండలంలో 1334 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని, 90శాతం ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికి వచ్చే విధంగా శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపిపి గాయం గోపిరెడ్డి, కాకునూరు భాస్కర్‌రెడ్డి, శెట్టి రామచంద్రరావుతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

*తుంగతుర్తి, మే 23 ప్రభాతవార్త:*

పట్టభద్రుల శాసన మండలి ఉప ఎన్నికల సందర్భంగా తుంగతుర్తి మండలంలోని అన్నారం గొట్టిపర్తి, గానుగుబండ, దేవునిగుట్టతండా గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఆదేశానుసారం మండలం టీం ఆధ్వర్యంలో రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పట్టభద్రులు కోరారు. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షలు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, దొంగరి శ్రీనివాస్, తునికి సాయిలు, కడారి దేవదాసు, హరీష్, మట్టిపల్లి వెంకట్, పోగుల శ్రీకాంత్ రెడ్డి, బర్ల సోమన్న, నాలి మురళి, తెడ్డు హరిబాబు, యాకన్న, సమద్ పాషా, చిట్టి గుండగాని శ్రీహరి, గుండగాని



సూర్యప్రకాశ్, కుశలవరెడ్డి, విరోజి నాయక్, సుధాకర్ నాయక్, ఉపేందర్ నాయక్, గోపగాని వెంకన్న, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించండి

*మోత్కూర్,ప్రభాతవార్త:*

నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మోత్కూర్ ఆర్యవైశ్య సంఘం భవనంలో గురువారం ఏర్పాటు చేసిన మోత్కూర్ పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్లకు గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి విద్యార్థి దశలోనే అనేక పోరాటాలు నిర్వహించిన వ్యక్తిని నిరుద్యోగుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి సమస్యలను పరిష్కరించే నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నరసయ్య, బీజేపీ



పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, గౌరు శ్రీనివాస్, నియోజకవర్గ కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి చేకూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకాన్ని వమ్ము చేసిన కాంగ్రెస్‌ను ఓడించండి

## తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

*మోత్కూర్,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు నమ్మి కాంగ్రెస్ ఓటు వేస్తే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసి ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్‌ను పట్టభద్రుల ఎన్నికల్లో ఓడించాలని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పట్టభద్రులను కోరారు. గురువారం మోత్కూర్ ఆర్యవైశ్య భవన్‌లో మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సామాజిక సేవా కార్యకర్త సౌమ్యుడు మంచి పేరుకు మారుపేరున్న పట్టభద్రుల ఎన్నికల్లో ఏనుగు రాకేష్ రెడ్డిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ అంటే కాంగ్రెస్‌కు భయమని ప్రశ్నించే గొంతుకను ఎమ్మెల్సీగా గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్, కొమ్మిడి



ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పుణ్యబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కొనతం యాకూబ్ రెడ్డి, తీపిరెడ్డి మెగా రెడ్డి, మర్రి అనిల్, జంగ శ్రీను, దబ్బేటి శైలజ, మల్ల మనిత, చేగోని మంజుల తదితరులు పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామికి వెండి నాగ శేషం బహుకరణ

*మోత్కూర్,ప్రభాతవార్త:*

మోత్కూరుకి చెందిన వ్యాపార వేత్త మిట్టపల్లి నాగేష్, నర్మద దంపతులు రామలింగేశ్వర స్వామికి కిలోన్నర వెండి నాగశేషం బహుకరించారు. రూ.1,40,000 విలువైన వెండి నాగశేషం బహుకరించడం పట్ల ఆలయ కమిటీ చైర్మన్ గుండగొని రామచంద్రు గౌడ్ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నిఖిల్, అభిలాష, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, బీసు యాదగిరి, కోమటి మత్స్యగిరి, మర్రి ఆనందం, ఆలయ అర్చకులు మోత్కూరు రామలింగం శర్మ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

## డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్

*మాడ్గులపల్లి ప్రభాతవార్త:*

వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల స్థానానికి ఈనెల 27న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగి తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు ఆదరించి తమ మొదటి ప్రధ్యాన్యత ఓటును వేసి గెలిపించినాట్లయితే శాసన మండలిలో ప్రశ్నించే గొంత అవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామాల్లో పట్టభద్రులైన ఓటర్లందరిని కలిసి తీన్మార్ మల్లన్నకు ఓటు వేయించాలని కోరారు. ఈ



సమావేశంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహా, డిసిసి ఉపాధ్యక్షులు బట్టు మాధవ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మంత్రాల కవిత వెంకట్ రెడ్డి, నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంకుతోడ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

## రమావత్ రవిందర్‌కుమార్

*పెద్దఅడిశర్లపల్లి,మే23,ప్రభాతవార్త:*

మండలంలోని దుగ్యాల గ్రామపంచాయతీకి చెందిన ఇరిగి ఎల్లేష్ మృతి చాలా బాదాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు,గురువారం నాడు మండలంలోని దుగ్యాల గ్రామంలోని ఎల్లేష్ మృతదేహన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగఢ సానుభుతి తెలిపారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి,బీసీ సెల్ మండల అద్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, మండల నాయకులు మాద సూద ాకర్ గౌడ్,విజేందర్‌రెడ్డి, పాల్వాయి రంగారెడ్డి,మారుపాక ప్రదీప ్,శ్రీని వా స్,తూ లసీరాం వంగాల కృష్ణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృత్తిపై బాధ్యత గల వైద్యాధికారిని నియమించాలి

*నేరేడుచర్ల మే 23 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వృత్తిపై బాధ్యత గల వైద్యాధికారిని నియ ామించి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించేలాచర్యలు తీసు కోవాలని పెంచికల్‌దిన్న మాజీ సర్పంచ్, క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. పెంచికల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి పరిసర ప్రాంత గ్రామాలనుంచి రోజు 100 నుండి 200 మంది ప్రజలు తమ ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకునేందుకు ఆస్పత్రికి వస్తుండగా డాక్టర్ అందుబాటులో లేకపోవడం, ఉన్నపుడు బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం, రోగుల నుండి ఆరోగ్య సమస్యలు తెలుసుకోవడం, వైద్య సేవలు అందించడంలో సుముఖత చూపకపోవడం లాంటి ఎన్నో ఫిర్యాదులు ఉనా ్నయన్నారు. ఈ డాక్టర్ నిర్లక్ష్యంతో రోగులు ప్రైవేట్ ఆస్ప త్రులకు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ప్రభుత్వ ఆస్పత్రిపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. వారం రోజులు ఆస్పత్రికి రాకుండా వారం తర్వాత వచ్చి ఒకేరోజు సంతకాలు చేస్తున్న ఈ వైద్యాధికారిని బదిలీ చేసి సకాలంలో విధులకు హాజరై వైద్య సేవలు అందించే వైద్యాధికారిని నియమించాలని ఆయన కోరారు.

# జూన్ 2వ తేదీన నాభిశిల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం



*కొండమల్లేపల్లి, మే 23 ప్రభాతవార్త:*

జూన్ 2వ తేదీ ఆదివారం ఉదయం 5.45నిమిషాలకు మొదలు ఉదయం 9.45 వరకు కొండమల్లేపల్లి గ్రామంలో ప్రతిష్టింపబడిన నాభిశిల ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమములు జరుపబడును. తదుపరి ఉదయం 10గంటల నుండి గ్రామ దేవతల పూజలు బోనాలు గ్రామస్తులచే జరుగును అని బొడ్రాయి ఉత్సవ కమిటీ కొండమల్లేపల్లి ఒక ప్రకటన తెలిపారు.

# నేడు కేటీఆర్ పర్యటన

*నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త*

నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నికల సందరర్భంగా బీఆర్ఎస్ ముఖ్య నాకులతో కలిసి ఎన్నికల సన్నాహక సమావేశానికి నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో జరుగనున్న కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజి మంత్రివర్యులు కేటీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో మండలంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు , కార్యకర్తలు మరియు మేధావులైన పట్టభద్రులు , విద్యావంతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమానికి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మరియు నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# కోమటిరెడ్డికోసం అరుణాచలంలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త*



తమ ప్రియతమ నాయకుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిండునూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి నిత్యం తమ ప్రజలకు సేవచేయాలనే సంకల్పంతో అమ్మనబోలు గ్రామానికి చెందిన పురోహితులు శివప్రసాద్ తమ కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడులోని అరుణాచల క్షేత్రంలో గిరి ప్రదక్షిణ చేసి ఆయన కొరకు ప్రత్యేక పూజార్చనలు చేసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, కేంద్రంలో రాహుల్ గాంధీ అధికారంలోకి రావాలని అందరికీ ఆ భగవంతుని ఆశీస్సులు కలగాలని కోరుకున్నారు.

# రైతులకు నష్టం వాటిల్లుతున్నా

## విద్యుత్ శాఖ అధికారుల్లో మారని తీరు

**విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని రైతుల ఆవేధన**

*నూతనకల్,23మే,ప్రభాతవార్త:*

విద్యుత్‌ఘాతంతో రైతులకు నష్టం వాటిల్లుతున్నా ,విద్యుత్ స్తంభాలు విరిగిపోతున్నా ఏ ఒక్క అధికారి అటువైపుగా వచ్చి చూసి పరిశీలించిన దాఖలాలు లేవని ,దానికి నిదర్శనమే గత పది రోజుల క్రితం వచ్చిన వర్షానికి ,ఈదురు గాలులకు మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలో తాడి చెట్టు కూలిపోయి విద్యుత్ తీగలపై పడి ఉన్నప్పటికీ విద్యుత్‌శాఖ అధికారులు నేటికీ వాటిపై దృష్టి సారించకపోవడంతో విద్యుత్ శాఖ అధికారలు రైతుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని మండలంలోని పలు చోట్ల విద్యుత్ ఘాతంతో గేదెలు మృతి చెందుతున్నా,స్తంభాలు నేలకు ఒరిగి ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆంధోళన చెందుతున్నారు. తాడి చెట్టు కూలిపోయి విద్యుత్ వైర్లపై పడటంతో విద్యుత్‌ను నిలిపివేశారేతప్ప ఇంతవరకు ఏ ఒక్క విద్యుత్ శాఖ అధికారి అక్కడికి వచ్చి పరిశీలించి పనులు చేపట్టింది లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తుండటంతో పొలాలు నాటు పెట్టుకోవడానికి కావలసిన నారు పోయడానిక ,దున్నడానికి నీరు లేక రైతులు ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆంధోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి విద్యుత్ తీగలను,స్తంభాలను సరి చేసి విద్యుత్ సరఫరా చేయాలని సమీప రైతులు అధికారులను కోరుతున్నారు.

**విద్యుత్ అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేస్తాం ..ఏఈ ప్రణయ్ కుమార్**

విద్యుత్ ఏఈ ప్రణయక్ కుమార్‌ను వివరణ కోరగా, స్తంభాలు కూలిన ప్రదేశాన్ని పరిశీలించి త్వరితగతిన పనులను చేపట్టి రైతులకు విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేసే ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.



# కోమటిరెడ్డితోనే జిల్లా అభివృద్ధి

**ఘనంగా జననేత జన్మదిన వేడుకలు**

**ఆనందోత్సాహాలతో జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు**

**కేక్ కట్ చేసి శుబాకాంక్షలు తెలిపిన నాయకులు**

*నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త*

తన రాజకీయ ప్రస్థానం ప్రారంభం నుండి ప్రజలకు అంకితమై అధికారంతో పని లేకుండా ఎల్లవేళలా ప్రజాహితంగా వారికి అందుబాటులో ఉండి పార్టీ నాయకులను కార్యకర్తలనున తమ కుటుంబంగా ఆదరించే జననేత టిపిసిసి స్టార్ క్యాంపెయినర్ గా , రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫి మంత్రివర్యులుగా నిత్యం ప్రజలు, కార్యకర్తల అభివృద్ధికి పాటుపడిన జననేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 60 వ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణలో వేదికను ఏర్పాటు చేసి కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.నాయకులు కార్యకర్తలు కోమటిరెడ్డికి ఎంతో సంతోషంతో శుభాకాంక్షలు తెలిపి



ఆనందోత్సాహాలతో నృత్యాలు చేశారు.తమ నాయకుడు మరిన్ని ఉన్నత పదవులను చేపట్టి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరుకున్నారు.కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, వడ్డె భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, జెరిపోతుల భరత్, యానాల రాంరెడ్డి, ఐతరాజు యాదయ్య, పుల్లెంల అచ్చాలు, దార యాదయ్య, వేముల నర్సింహ్మా, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, గోసుల భద్రాచలం, వడ్డెగోని నర్సింహ్మా,ఎన్ఎస్‌యుఐ శ్రీపతి గణేష్, మాదాసు విజయ్, జిల్లా చిన్న, సమ్మద్, సామ కొండల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలకు గుర్తింపుగా మహనీయుల పురస్కారం

**రక్తదానం ప్రాణదానం..ప్రతి ఒక్కరూ అలవాటుగా చేయాలి**

*నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త*




రక్తదానం ప్రాణదానం, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ 6 నెలలకొకసారి రక్తదానం చేయాలని ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తూ గత 6 సంవత్సరాలుగా రక్తదానం చేస్తూనే ఇతర సామాజిక సేవలను చేస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన పంజాల శశి కుమార్ సేవలను గుర్తిస్తూ గురువారం జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో మాతృదేవోభవ పితృదేవోభవ ఫౌండేషన్ పంచమ వార్షికోత్సవం సందర్భముగా మహనీయుల పురస్కారాలు (బెస్ట్ సర్వీస్) అవార్డు -2024ను అసిస్టెంట్ కమిషనర్ రెవెన్యూ డిపార్ట్‌మెంటు సందీప్ బాగా , బ్లడ్ వరల్డ్ రికార్డ్ డా॥సంపత్ కుమార్, టాలీవుడ్ నటుడు సంపూర్ణేష్ బాబు, కురుమేటి నవీన్ గార్ల చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా శశికుమార్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి తనకు ఈ అవార్డును అందజేయడం తన బాధ్యతలను మరింతగా పెంచిందని, తనకు అవార్డు రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మిత్రులకు, రక్తదాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# రాకేష్ రెడ్డికి పార్టీలకతీతంగా ఓటు వేసి గెలిపించాలి

*కోదాడ ప్రభాతవార్త:*

సమాజానికి పట్టిన చీడపురుగు నయా నయీమా....! ప్రశ్నించే గొంతుక రాకేశ్ రెడ్డి నా.... ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రులు అవగతం చేసుకొని తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ డాక్టర్ రాకేష్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం కోదాడ బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాజీ ఎమ్మెల్యే మల్ల య్యయాదవ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు... బెదిరించి డబ్బులు వసూలు చేయడం. ఆడవాళ్ళ ఫోటోలు మార్ఫడం. అవమానించటం.. రాజకీయ నాయకులను పరుష పదజాలంతో వ్యాఖ్యానించటం తదితర అభియోగాలపై 56 క్రిమినల్ కేసులను నమోదు చేసుకున్న నయా నయీమ్కు తగిన బుద్ధి చెప్పి ఉన్నత విద్యావంతుడు, మేధావి తెలంగాణ ప్రజల ఆకాంక్షల పట్ల శాస్త్రీయ అవగాహన ఉన్న ఏనుగుల రాకేష్ రెడ్డికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు... రాష్ట్రంలోని ప్రముఖ కాంగ్రెస్ నాయకులను తిట్టిన తిట్టు తిట్టకుండా దుర్భాషలాడిన తీన్మార్ మల్లన్నకు టికెట్ ఎలా ఖరారు చేశారో వారికే తెలియాలని అవహేళన చేశారు.. రేవంత్ రెడ్డి



నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు కాకముందే అన్ని వర్గాల ప్రజలు ఎన్నిక కష్టాఉ పడుతున్నారోకళ్లారా చూస్తున్నామన్నారు. ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.. ప్రతిపక్షంలో ఉన్న అభ్యర్థి గెలిస్తేనే అధికార పక్షాన్ని నిలదీసి సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని అందుకే విద్యార్థి, నిరుద్యోగ ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాల సమస్యలను శాసనమండలిలో ప్రశ్నించే గొంతుక రాకేష్ రెడ్డి అని ఆయనకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్ట భద్రులను కోరారు.. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో 1,31,000 పోస్టులు భర్తీ చేసినప్పటికీ ఈ నయా నయీమ్ నిరుద్యోగులకు న్యాయం చేయలేదని వీడియోలు చేసిన ఈయన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడంతో పాటు ఏ శాఖలోనూ ఒక పోస్ట్ కూడా భర్తీ చేయనప్పటికీ ఎందుకు నోరు [illegible] నిరుద్యోగ వట్టభద్రులు నిలదీయాలన్నారు.. ఎన్నికల బరిలో నిలిచిన నయా నయీంతో పాటు పది సంవత్సరాలు దేశాన్ని పాలించిన భాజపా ప్రభుత్వం ఏ వర్గానికి వరగపెట్టింది ఏమీ లేదని, శ్రీరాముడు పేరు చెప్పుకొని కాలం వెళ్లదీస్తున్న పరిస్థితులను ప్రజలు అర్థం చేసుకున్నారని, ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను కనీసం వ్యతిరేకించని బీజేపీ పార్టీ పక్షాన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలిచిన వ్యక్తికి ఓటు వేసిన ప్రయోజనం ఉండదన్నారు.. బీఆర్ఎస్ పక్షాన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిచిన రాకేష్ రెడ్డికి పార్టీలకతీతంగా ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పట్టభద్రులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు యుగంధర్ రెడ్డి పాల్గొన్నారు.

# పెన్న అనంతరామ శర్మకు ఘన నివాళులు

**నార్కట్‌పల్లి, మే 23 ప్రభాతవార్త** స్వాతంత్ర్య సమరయోధులు, సపిఐఎం సీనియర్ నేత కాంమ్రేడ్ పెన్న అనంతరామ శర్మ మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు అన్నారు.గురువారం నల్లగొండ సిపిఐఎం కార్యాలయంలో పార్టీ నాయకుల సందర్శనార్థం ఉంచిన ఆయన మృతదేహానికి మండల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు.నివాళులు అర్పించిన వారిలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి గౌడ్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, దండు రవి, కృష్ణారెడ్డి, కల్లూరి కంట మహేశ్వరం, నాగరాజు, శంకర్, శ్రీను, లింగస్వామి తదితరులు ఉన్నారు.



# జోరుగా అక్రమ ఇసుక రవాణా





## చూసిచూడనట్టుగా ఎవరిస్తున్న అధికారులు

### పర్మిషన్ ఒకచోట ఇసుక పోసేది మరోచోట

**తిరుమలగిరి, మే 23, ప్రభాతవార్త :** తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామం బిక్కేరు నుండి అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇక్కడ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినుట్ల వ్యవహరిస్తున్నారని ఇక్కడ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిని పుట్టకునే నాధుడే కరవయ్యారని గ్రామ ప్రజలు చెప్తున్నారు. రాత్రి సమయాలలో ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న సందర్భాలలో ట్రాక్టర్ల శబ్దానికి వేసవికాలం కావడంతో ప్రజలు ఆరుబయిట మరియు ఇండ్లలో నిద్రపోయే పరిస్థితి లేదని ఆవేదన చెందుతున్నారు పై అధికారులకు ఎన్నిసార్ల ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే కాకుండా మున్సిపాలిటీ కేంద్రంలోని అనంతారం నందాపురం గ్రామాల బిక్కెరి వాగు నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తూ రాత్రి పగలు తేడా లేకుండా రవాణా జరుగుతున్న అధికారులు చోద్యం చేస్తున్నారని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు తహాశీల్దార్ కార్యాలయం ముందు నుండి వెళుతున్న కార్యాలయ సిబ్బంది గాని తహాశీల్దార్లు గాని ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణ చౌరస్తా ఎక్స్ రోడ్డు సమీపాన సీసీ కెమెరాలు సాక్షిగా అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ ద్వారా వెళుతున్న పోలీసులు విఫలమయ్యారని వారిపై చర్యలు తీసుకోకపోగా అక్రమ ఇసుక రవాణాకు ప్రోత్సహిస్తున్నారని ఆ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ రావాలా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ల నుండి పోలీసు వారు ట్రాక్టర్కు వెయ్యి రూపాయల చొప్పున మామూల తీసుకుంటున్నట్లు ప్రజల్లో చర్చించుకుంటున్నారు ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతుందా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు హెవారిస్తున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఇసుక వ్యాపారులు పర్మిసన్ల పేరుతో పర్మిషన్లు తీసుకుని ఇంటి నిర్మానం లేని వద్దా ఇసుక రవాణా చేస్తూ అక్రమ సంపాదన సంపాదించుకుంటున్నారు సీసీ రోడ్లు ఇంటి నిర్మాణాల పేర్లతో పర్మిషన్లు తీసుకొని వారు అక్రమంగా వేరే చోట పోసి అదనంగా డబ్బు జమ చేసుకుంటున్నా అక్రమ ఇసుక వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. ఈ మండలం కాక జనగామ జిల్లా మరియు మహబూబాబాద్ జిల్లా సరిహద్దులలో ఇసుక రవాణా చేసి పెద్ద మొత్తంలో డబ్బు పోగు చేసుకుంటున్నారని అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గతంలో అనంతరం ప్రజలు కలెక్టర్ తాహాశీల్ధార్‌కు వెన్నో సార్లు వినతి పత్రాలు ఇచ్చిన అధికారుల నుండి స్పందన లేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులపై కొనడా చూపి అక్రమ ఇసుక రావాలని అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.

## అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి




**నల్లగొండ, ప్రభాతవార్త, ప్రతినిధి :** అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ఇసుక రీచ్ల నుంచి ఇసుక తెచ్చే వారు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. కొంత మంది దళారులు, మధ్యవర్తులు ఎక్కువ సిమ్ కార్డులు కొని ఇసుకను ఆన్లైన్‌లో బుక్ చేసుకుని అత్యవసరమైన వారికి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను ఆన్ లైన్‌లో ఎవరి పేరు మీద బుక్ చేసుకుంటే అక్కడే సరఫరా చేయాలి అన్నారు. ఇసుక ట్రాక్టర్లను అనవసరంగా రోడ్ల పైన ఆపడం వల్ల అనేక ప్రమాదాల జరుగుతున్నాయని అలాంటి వారిపై ట్రాఫిక్ నిబంధనలు ప్రకారం కేసులు నమోదు చేయబడుతాయని అన్నారు.

# ఎస్వీ ల్యాబ్ పరిశ్రమలో ప్రమాదం

### రియాక్టర్ నుంచి రసాయనాలు లీకై ప్లాంట్ ఇంచార్జ్ మృతి.. అస్వస్తతకు గురైన మరో కార్మికుడు



నాగరాజు ఫైల్‌ఫోటో





ఎస్వీ ల్యాబ్ పరిశ్రమ

**చౌటుప్పల్, మే 23 ప్రభాతవార్త :** చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామ పరిధిలోని ఎస్వీ ల్యాబ్ పరిశ్రమలో బుధవారం రాత్రి ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ప్లాంట్ ఇంచార్జ్ మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్ర అస్వస్తతకు గురి కాగా చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు. ప్రమాద సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యలగూడెంలోని ఎపిటోం వెంచర్‌కు ఆనుకుని ఉన్న ఎస్వీ ల్యాబ్‌లో రాత్రి రియాక్టర్ నుంచి ఒక్క సారిగా కెమికల్ లీకైంది. దీంతో అక్కడే విధులు నిర్వమిస ఉతన్న కార్మికులు, ప్లాంట్ ఇంచార్జ్గా వ్యవహారిస్తున్న కె.నాగరాజు(37) తీవ్ర అస్వస్తతకు గురయ్యారు. మిగతా కార్మికులు భోజనం చేయడం కోసం వెళ్లారు. తీవ్ర అస్వస్తతకు గురైన నాగరాజును హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మరో కార్మికుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృషా జిల్లా చాత్రాయి మండలం కృష్ణరావుపాలెం గ్రామానికి చెందన వాడు. గత నాలుగేళ్లుగా ఈ పరిశ్రమలో పని చేస్తున్నాడు. మృతునికి భావర్య, ఇద్దరు పిల్లలు కలరు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం చౌటుప్పల్ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియల కోసం సొంత ఊరికి తీసుకెళ్లారు. మృతుని భార్య నిరిషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ ఇన్స్పెక్టర్ అశోక్‌రెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్ తెలిపారు.

## శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ నిర్వహణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్





**నల్లగొండ ప్రభాతవార్త, ప్రతినిధి:** వరంగల్ - ఖమ్మం - నల్లగొండ శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. గురువారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో శాసనమండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ప్రక్రియపై కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఓట్ల లెక్కింపులో సిబ్బంది షెడ్యూలు సమయం కంటే ముందే రావాలని, సమయానికి రిపోర్ట్ చేయాలని, సెల్ ఫోన్లను తీసుకురావద్దని చెప్పారు. ప్రాథమిక లెక్కింపులో చెల్లిన ఓట్లు చెల్లని ఓట్ల వర్గీకరణలో పరిపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోతే పాటించే ఎలిమినేషన్ ప్రక్రియపై సూచనలు చేశారు.

# పాఠశాలలకు విద్యార్థుల పాఠ్యపుస్తకాలు పంపిణి

### మహిళ సంఘాల ద్వారా ఏకరూప దుస్తుల అందజేతకు చర్యలు

### మండల విద్యా అధికారి తరి రాములు





**పెద్దఅడిశర్లపల్లి, మే23, ప్రభాతవార్త:** కొత్త విద్యా సంవత్సరంలో పాఠశాలలు తెరిచే లోపే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలని ప్రభ్వుతం నిర్ణయించుకున్నాదని మండల విద్యా అధికారి తరి రాములు గురువారం నాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాద్యాయులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు, అనంతరం మహిళ సంఘల ద్వారా విద్యార్థుల కోసం కుట్టుతున్న ఏకరూప దుస్తుల కేంద్రాన్ని తనిఖీ చేసి ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సంబందించిన పాఠ్యపుస్తకాలను పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 2576 మంది విద్యార్థులు ఉండగా ఇందులో 1276 బాలికలు, 1267 మంది బాలురు విద్యార్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు, జూన్ 5వ తేది వరకు విద్యార్థులకు దుస్తులు అందించనున్నట్లు ఆయన తెలిపారు, ఆయన వెంట వెలుగు సీసీలు ఇద్దయ్య, అంజయ్య, తదితరులు పాల్గోన్నారు.

# బిజెపి మహేశ్వర్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు

హుజూర్‌నగర్‌టౌన్ మే 23 (ప్రభాతవార్త)

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై బిజెపి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చేసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నామని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన బిజెపి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సిఐ చరమందరాజుకి ఫిర్యాదు అందించారు. ఈ సందర్భంగా యరగాని నాగన్నగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మంత్రిగా పని చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై అవాకులు, చవాకులు పేలితే ఊరుకునేది లేదన్నారు. రైతులను ఆదుకునేందుకు సన్న బియ్యానికి రూ.500లు బోనస్ ప్రకటించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తుంటే బిజెపి నేతలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కించపరుస్తూ మాట్లాడిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్‌లో ఇదే పరిస్థితి ఉంటే ఏలేశ్వర్‌రె
డ్డిని ఎక్కడ తిరగకుండా రాష్ట్రవ్యాప్తంగా అడ్డుకుంటామని హెచ్చరించారు.



ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాం గ్రెస్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్‌కుమార్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఎస్‌కె.మన్సూర్ అలీ, నాయకులు అట్లూరి హరిబాబు, ఎండి. అజీజ్‌పాషా, మేళ్లచెరువు ముక్కంటి, సైదామేస్త్రీ, కౌన్సిలర్లు తేజావత్ రాజానాయక్, గంగరాజు, ఎడ్ల విజయ్, నందిగామ శంభయ్య, వల్లపుదాసు కృష్ణ, భాస్కర్, చింతకాయల రాము, మహిపాల్,

## తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో రాజాపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

రాజాపేట (ప్రభాతవార్త):



ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఓటేయాలని కోరుతూ పట్టభద్రులైన ఓటర్లను కోరారు. రాజాపేటలో ప్రత్యేక కరపత్రాన్ని ఓటర్లకు తీన్మార్ మల్లన్న టీం బృందం, పట్టణ కాంగ్రెస్ నాయకులు అందజేసి ఓటు వేయాలని కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటును తీన్మార్ మల్లన్నకు వేయాలని గౌతయ లక్ష్మణ్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికలకు ముందే తన ఆస్తిని ప్రభుత్వానికి రాసిచ్చిన తీన్మార్ మల్లన్న వ్యక్తిత్వం ఏమిటో ప్రజలకు అర్థమైందన్నారు. నిస్వార్థ సేవ కోసం తీన్మార్ మల్లన్న వస్తున్నట్లు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్ తెలిపారు. తీన్మార్ మల్లన్నకు రాజాపేట మండలంలో అత్యధిక ఓట్లు వేయాలని, గెలుపులో భాగస్వామ్యం కావాలని గౌటె లక్ష్మణ్ కోరారు. ఈ కార్యక్రమంలో గౌటే లక్ష్మణ్, మాజీ జెడ్పీటిసి సభ్యులు జెల్ల భిక్షపతి గౌడ్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, మేడిశెట్టి సురేష్, నర్సటి కనకయ్య, రంగా నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో అమ్మ ఆదర్శ పాఠశాలలపై రివ్యూ సమావేశం

రాజాపేట (ప్రభాతవార్త):



అమ్మ ఆదర్శ పాఠశాలలపై రివ్యూ మీటింగ్ ఎంపీడీఓ కూతల నాగవేణి అధ్యక్షతన గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ.. ఈనెల చివరి వరకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మీ పాఠశాలకు కేటాయించిన కాంపౌండ్ వారీగా పనులను పూర్తి చేయవలసన్నారు. చైర్మన్‌లకు, హెచ్ఎంలకు ఇట్టి విషయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో కూతల నాగవేణి, ఎంఎన్ఓ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మన ఊరు మన బడి ఏఈ సహదేవ్, ఏపీఎం నరసింహ, హెచ్ఎం బూరుగు మహేందర్ రెడ్డి, స్కూల్ చైర్మన్స్ ఎంఐఎస్ కోఆర్డినేటర్, పంచాయతీ కార్యదర్శులు, సిఆర్పిలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో మౌలిక వసతుల పరిశీలన

నేరేడుచర్ల మే 23 (ప్రభాతవార్త)



నేరేడుచర్ల పట్టణంలోని అంజలీ స్కూల్, మాతృశ్రీ విద్యాలయాలను గురువారం ఎండివో డి.సోమసుందర్‌రెడ్డి, మండల విద్యాధికారి చత్రునాయక్‌లు మౌలిక వసతులను పరిశీలించారు. పాఠశాలలోని ఫీజుల వివరాలు, బస్‌ల ఫిటినెస్ గురించి, ఆయా పాఠశాలల యాజమాన్యం, కరస్పాండెంట్ల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం విద్యార్థుల నుండి ఫీజులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కరస్పాండెంట్లు షేక్ మదార్, అలక సైదిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజాపేటలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

రాజాపేట (ప్రభాతవార్త):

రాజాపేట మండల కేంద్రంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి తీన్మార్ మల్లన్న బ్యాలెన్స్‌లో సీరియల్ నెంబర్ 2 మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా కోరుతూ రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేదార్ గౌడ్, టౌన్ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, రంగోల శ్రీను, పుల్లం గారి పోచయ్య, పింటుకూరు మహేష్, గోలన ప్రశాంత్, తాళ్లపల్లి శ్రీకాంత్, రాజ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

తుర్కపల్లి (ప్రభాతవార్త):

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని వెంకటగిరి లక్ష్మీనరసింహ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు వేదమంత్రోచ్చరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, యాదగిరి, దేవాలయ పురోహితుడు రమాకాంత్ శర్మ, మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి, కల్లూరి శ్రీనివాస్ రెడ్డి, కర్రె రాజ్ కుమార్, డాక్టర్ రవి, వాసుదేవ రెడ్డి, కల్లూరి వెంకట నరసింహారెడ్డి, కల్లూరి చిన్న నరసింహారెడ్డి, గణేష్ రెడ్డి, కర్రె ఉపేందర్ గౌడ్, కర్రె కరుణాకర్, గుడిపాటి సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతరామ శర్మకి ఘన నివాళి

మోత్కూర్,(ప్రభాతవార్త):

ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, సీనియర్ సీపీఎం పార్టీ నాయకులు పెన్నా అనంతరామ శర్మ మరణానికి సంతాపం తెలియజేస్తూ, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, సీపీఎం పార్టీ మోత్కూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, వడ్డేపల్లి లక్ష్మణ్, గంటపాక బుచ్చిరాములు, ముక్కాముల రాములు, ముక్కాముల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


## పట్టభద్రుల ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నని భారీ మెజారిటీతో గెలిపించాలి

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):




నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో పట్టభద్రులు అంతా ఏకమై తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు భువనగిరిలో గురువారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బార్ అసోసియేషన్‌లో అడ్వకేట్‌ల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి లయార్లందరూ మద్దతు ఇవ్వాలని, మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్ మల్లన్నకు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బబ్బురి హరినాథ్, కార్యదర్శి కుక్కదువ్వ కృష్ణ, సీనియర్ న్యాయవాదులు వంచ దామోదర్ రెడ్డి, గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, గజ్జల రవీందర్ రెడ్డి, నిసంగి విద్యాసాగర్, తుమ్మెద యాదయ్య, జూనియర్ న్యాయవాదులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌డిఓ అమరేందర్



ప్రభాతవార్త బొమ్మలరామారం:

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను భువనగిరి ఆర్డీవో అమరేందర్ గురువారం పోలింగ్ కేంద్రాలు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై ఆయన ఎమ్మార్వో సిబ్బందితో క్షుణ్ణంగా పరిశీలించి తగిన ఏర్పాటు చేయాలని సూచనలు జారీ చేశారు. అనంతరం బీబీ నగర్ ఎయిమ్స్ ఏలియన్స్ నిర్మాణం కోసం మండలంలోని మల్యాల గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 199 నిర్మాణల కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

అడ్డగూడూరు (ప్రభాతవార్త):

అడ్డగూడూరు మండలంలోని జానకీపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ చింత వెంకన్న భార్య చింత కల్పన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.. విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ గురువారం వారి నివాస స్థలానికి వెళ్లి కల్పన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.10వేల నగదును ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ అంజయ్య, ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్ర నాథ్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కోఆప్షన్ సభ్యులు ఆంటోని, పాలబిందెల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు గోడిశాల సోమరాములు, నాయకులు, మాజీ సర్పంచ్ పొద్దిల సత్యనారాయణ, మోర్రి కొమురయ్య, బోనాల మహేందర్, బోనాల దయాకర్, పంజాల నరసయ్య, శ్రీను, జగన్, అశోక్ పాల్గొన్నారు.